

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 1-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 04 రూ॥ 6.00



# అమ్మా నాన్నలే ఆది దేవుళ్ళు

## అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

## అసెంబ్లీ సాక్షిగా "అమ్మానాన్న"ల కోసం కొత్త చట్టం

- అమ్మా నాన్నల ముందు దేవుళ్ళు కూడా దిగదుడుపు.
- దేవుళ్ళ కన్నా ముందు అమ్మానాన్నలను కొలువు.
- అమ్మానాన్నలే ముల్లోకాలని చెప్పిన వినాయకుడి చరిత్ర చదువు.
- అమ్మానాన్నలను ఎంత కొలిచినా తక్కువే!
- నవమాసాలు మోసి కనేది తల్లి.





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- ప్రసవం ఒక నరకమని తెలిసినా జన్మనిచ్చేది తల్లి.
- తల్లి కావడమే జీవిత పరమార్థంగా బిడ్డను కనేది తల్లి.
- తన రక్తాన్నే పాలుగా మార్చి ప్రాణం నిలిపేది తల్లి.
- బిడ్డను గుండెల మీద పెట్టుకొని పెంచేది నాన్న.
- బిడ్డల కోసం సర్వం త్యాగం చేసేది నాన్న
- కాలంతో పరుగెత్తి పిల్లలని నిలబెట్టేది నాన్న
- పిల్లలు ఎదుగుతుంటే ఆకాశమంత సంతోషం నింపుకునేది నాన్న.

## అమ్మానాన్నలు వయసు మల్లగానే బరువై పోతున్నారు!

- అమ్మానాన్నలకు బుక్కెడు బువ్వ పెట్టడానికి కొడుకులకు చేతులు రావడం లేదు.
- బతికినన్నాళ్ళు పిల్లల కోసమే తల్లిదండ్రులు తపిస్తారు.
- ఆకలి చంపుకొని ఆస్తులు కూడబెడతారు.
- తాము పడిన కష్టం పిల్లలు పడొద్దని రూపాయి రూపాయి కూడబెడతారు.
- ఎవరి స్తొమత ను బట్టి వాళ్ళు ఆస్తులు అందిస్తారు
- ఆస్తులు తీసుకొని అమ్మానాన్నలను వెళ్లగొడుతున్నారు.
- తల్లిదండ్రులను పంచుకుంటున్నారు.

- పిడికెడు ముద్ద పెట్టడానికి కూడా ఇష్టపడటం లేదు.
- గోరు ముద్దలు చేసి పెట్టి కడుపు నింపిన తల్లికి పిడికెడు మెతుకులు పెట్టని దొంగనా కొడుకులున్నారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఇకపై ఏ కొడుకైనా సరే తన తల్లిదండ్రుల విషయంలో కటువుగా వ్యవహరించినా, ముదిమి వయసులో వారిని ఆదరించకపోయినా ఆ కసాయి బిడ్డలకు ఇక కటకటాలే. శ్రీకృష్ణుడి జన్మస్ధానాలే దిక్కు. ఇది తెలంగాణ ప్రభుత్వం తల్లిదండ్రులకు ఇచ్చిన గొప్ప వరం. ప్రతి కొడుకు తన తల్లిదండ్రులను చూసుకోవాల్సిందే. వారి ఆలనా పాలనా చూడాల్సిందే. కన్న తల్లిదండ్రులను తమ పిల్లలతో సమానంగా చూసుకోవాల్సిందే. వారి గౌవరానికి భంగం కలిగినా క్షమించరాని నేరమౌతుంది. దేశంలో ఎక్కడ చూసినా ముసలి తల్లిదండ్రుల ఆక్రందనలే. ఆకలి కేకలే. ఆవేధనలే. కన్నీటితో తడుస్తున్న జీవితాలే..ఏడ్చి ఏడ్చి ఎండిపోతున్న కనీళ్లే. గూడు లేక, దారి లేక, దిక్కులేక, చూసే కొడుకులున్నా ఆదరణ లేక అనాధలౌతున్న తల్లిదండ్రుల మీద భక్తి లేని కొడుకులకు శిక్షలు పడితే గాని దారికి రారు. నయానో, భయానో చెబితే ఎవరికీ చెవికెక్కడం లేదు. ప్రభుత్వాలు సూచిస్తున్నా కంటికి కనిపించలేదు. అందుకే కటకటాలు చూపిస్తే గాని అలాంటి దొంగనా కొడుకులకు బుద్ది వస్తుంది. తల్లిదండ్రుల మీద భక్తి వుండాలి. ఆ భక్తి లేనప్పుడు భయం పుట్టాలి. ఈ రోజుల్లో బాద్యత లేని పిల్లలకు తల్లిదండ్రులంటే భయం కలగాలి. తల్లిదండ్రులను చూసుకోకపోతే చట్టం శిక్షిస్తుందన్న భయం పుట్టాలి. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా సిఎం. రేవంత్‌రెడ్డి మదిలో నుంచి పురుడుపోసుకున్న చట్టం అసెంబ్లీలో చేయబడింది. ఇక మీదట తల్లిదండ్రుల మీద దయలేని కొడుకులెవరైనా సరే అది ఎంతటి ఉన్నతస్ధానాల్లో వున్నవారైనా, అది సామాన్యులైనా, అసామాన్యులైనా సరే తల్లిదండ్రులను సాకుకోవాల్సిందే. దగ్గరుండి వారి బరువు బాధ్యతలు వోయాల్సిందే. వారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిందే. జీవిత చరమాంకం వరకు పుట్టిన నుంచి పెరిగి పెద్దయ్యేదాకా తల్లిదండ్రులు ఎలా చూసుకున్నారో అలా పిల్లలు కూడా చూసుకోవాలి. తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి. ముదిమి వయసులో వారు కంట తడిపెట్టుకోకుండా చూసుకోవాలి. అలా చూసుకోకుండా ఏ కొడుకైనా వ్యవహరిస్తే వారి నుంచి నెలకు రూ.10 తల్లిదండ్రులకు చెల్లించేలా అసెంబ్లీలో చట్టం చేశారు. తల్లిదండ్రులకు పెద్దకొడుకుగా సిఎం. రేవంత్ రెడ్డి ఒక దారి చూపించారు. తెలంగాణలో కొన్ని వందల వృద్దాశ్రమాలున్నాయి. పెళ్లి చేసుకోగానే తల్లిదండ్రులు భారమైపోతున్న కొడుకులు చాలా మంది వున్నారు. ఒకరిని చూసి ఒకరు తయారౌతున్నారు. తమ తల్లిదండ్రులను వృద్దాశ్రమంలో చేర్పించామని చెప్పడం కూడా గర్వకారణంగా చెప్పుకునే దౌర్భాగ్యులు తయారయ్యారు. ఈ పక్క ఇంట్లో వాళు వాళ్ల తల్లిదండ్రులను వృద్దాశ్రమంలో చేర్పించారని తెలియగానే అది తప్పని చెప్పాల్సిన ఆ పక్క ఇంటి వాళ్లు అదే పని చేస్తున్నారు. ఎవరూ దిక్కులేని వాళ్ల కోసం అనాదాశ్రమాలు వుండడం సమాజానికి మేలు. కాని కన్న కొడుకులు బతికుండి, బాగానే బతుకుతున్న వారు కూడా వారి తల్లిదండ్రులను వృద్దాశ్రమాలలో చేర్పించడం పాపం. ఇకపై అది నేరం కూడా అని భయం పుట్టాలి. ఇందులో కూడా రకరకాల కొడుకులు వున్నారు. కొందరమేమో ఎంత ఖర్చైనా సరే అని వృద్దాశ్రమాలలో చేర్పిస్తున్నారు. కొంత మంది తల్లిదండ్రులను పోషించడం తమ వల్ల కాదని తప్పించుకునేందకు అనాదాశ్రమాలలోచేర్పిస్తున్నారు. ఇంకా కొంత మంది దుర్మార్గులు తల్లిదండ్రులను కొడుతూ, తిడుతూ, నిత్య నరకం చూపిస్తూ, అనాదాశ్రమాలకు వెళ్లేలా చేస్తున్నారు. ఇంకా కొంత మంది రాక్షస మనస్తత్వం వున్న వెదవలు తల్లిదండ్రులను ఇంట్లోనుంచి వెళ్లగొడుతున్నారు. తమకు ఏం సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటి వాళ్లందరికీ గుణపాఠం కన్నా భయం కావాలి. తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ప్రభుత్వం కేసు నమోదు చేస్తుందన్న భయం పుట్టాలి. కన్న తల్లిదండ్రులను చూసుకోలేకపోతే నెల నెల పది వేల రూపాయాలు ఇవ్వాల్సి వస్తే డబ్బు ఇవ్వడం కన్నా, చూసుకోవడమే మేలనుకునే వారు కూడా మధ్య తరగతిలో వుంటారు. కనీసం భయంతోనైనా తల్లిదండ్రులను దగ్గరుండి చూసుకుంటారు. తల్లిదండ్రులు కట్టించిన ఇళ్లలో వుంటూ, వారు ఇచ్చిన ఆస్దులను అనుభవిస్తూ, తల్లిదండ్రులకు పిడికెడు మెతుకులు పెట్టకుండా కడుపు మార్చుడుతున్న కసాయి కొడుకులు చాలా మంది వున్నారు. అందుకే దేశంలో ఇన్ని వృద్దాశ్రమాలు వెలుస్తున్నాయి. ఇలాగే ప్రభుత్వం వదిలేస్తే నగరాల్లో గల్లీకొక వృద్దాశ్రమం, జిల్లాల్లో మండలానికో వృద్దాశ్రమాలు వెలుస్తాయి. లేకుంటే తల్లిదండ్రులు అనాధలైపోతారు. ఆకలికి కేకలతో కడపు కాలి చనిపోతారు. మంచినీటికి దిక్కులేకుండాపోతారు. అందుకే సిఎం. రేవంత్‌రెడ్డి ఈ చట్టం ప్రవేశపెట్టారు. ఆ సమయంలో ఆయన చెప్పిన విషయాలు తెలంగాణ సమాజాన్ని కదిలించాయనిచెప్పడంలో సందేహం లేదు. పెద్దపెద్ద వాళు గా చెలామణి అవుతున్న వారు కూడా తల్లిదండ్రుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. తల్లిదండ్రులను దూరం పెడుతున్నారు. తల్లిదండ్రుల పాలిట కసాయిలుగా మారుతున్నారు. కన్న పిల్లలే తల్లిదండ్రులకు బతికుండగానే నరకం చూపిస్తున్నారు. ఇంకా కొంత మంది తల్లిదండ్రులను సహించక వారి ఉసురు కూడా తీస్తున్నారు. తిట్టి, కొట్టి,తన్ని, గొంతు పిసికి కూడా చంపేస్తున్నారు. సాధారణ మరణంగా చిత్రీకరిస్తున్నారు. కన్నతల్లిని కూడా కొడుతూ, తిడుతూ, తంతున్న కొడుకులు మన సమజాంలో అనేక మంది వున్నారు. అలాంటి కొడుకులను కని, ఆ తల్లిదండ్రులు నిత్య నరకం చూస్తున్నారు. కడుపు తీపి ఎంత గొప్పదో ఒక్క అమ్మకు మాత్రమే తెలుసు. నాన్న కన్నీళ్లు ఒక్క ఆ హృదయానికే తెలుసు. ఈ తరం కొడుకులకు ఆ తల్లి గురించి, ఆ తండ్రి కష్టం గురించి తెలియదు. వాళ్లు తల్లిదండ్రులైనా, వాళ్ల పిల్లల మీద వున్న మమకారంలో ఒక్క శాతం తన తల్లిదండ్రుల మీద లేకుండాపోతోంది. వారి తల్లిదండ్రులే చేదైపోతున్నారు. తల్లిదండ్రులంటేనే శత్రువులుగా చూస్తున్నారు. కళ్లముందున్న తల్లిదండ్రులను




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

కష్టాల పాలు చేస్తూ, కన్నీళ్లు తెప్పిస్తూ, వారి రక్తం కళ్ల చూస్తున్న కొడుకులు దేవుడి గుడికి వెళ్లి పూజలు చేస్తుంటారు. సమాజంలో పెద్ద మనుషులగా చెలామణి అవుతున్న వారున్నారు. పూజలు, పునస్కారాలు, యాగాలు చేస్తుంటారు. పాపాలు పోవాలని గుడుల చుట్టూ తిరుగుతుంటారు. కాని తల్లిదండ్రుల విషయంలో అనుసరిస్తున్న వ్యవహారం పాపమని తెలిసినా,



తప్పుల మీద తప్పులు చేస్తూ దేవుడా కని కొలుస్తుంటారు. కళ్లముందు కదలాడే దైవాలైన తల్లిదండ్రులను మాత్రం దెయ్యాలుగా చూస్తున్నారు. పిల్లల మీద ఆదారపడే పరిస్ధితి వచ్చే సరికి ఇక నరక లోకంలోకే వెళ్తున్నంత బతుకౌతుంది. తనను కన్న తల్లిదండ్రులకంటే, తను కన్న పిల్లల మీద మమకారం పెంచుకుంటున్నారు. తమ తల్లిదండ్రుల కళ్లలో కారం కొడుతున్నారు. వారి జీవితాలను శాపగ్రస్తం చేస్తున్నారు. శత్రువులకన్నా హీనంగా శిక్షిస్తున్నారు. తల్లిదండ్రులు కనిపెంచింది, తమ పిల్లలకే శత్రువులు కావడానికా..కన్న పిల్లల చేతే తన్నులు తినడానికా? కన్న పిల్లలే తల్లిదండ్రులను తోడేళుగా పీక్కు తినేందుకా? సమాజమా? ఏటు పోతున్నావు..అని అడిగేవారు లేరు. సమాజంలో తల్లిదండ్రులను వేధిస్తున్న వారిని నిలదీసేవారు లేదు. మానవ సంఘాలు పనిచేయవు. ఏ వ్యవస్ధ ముందుకు రాదు. అందుకే చరిత్రలో మొదటిసారి సిఎం. రేవంత్‌రెడ్డి ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారు. అసెంబ్లీలో చట్టం చేసిన అమ్మానాన్నల జీవితాలకు భరోసా కల్పించాలని అనుకుంటున్నారు. తల్లిదండ్రులను ఎంత ఇబ్బంది పెట్టినా అదే పిల్లలకు ఏదైనా ఆపద వస్తే మళ్లీ విలవిల లాడిపోయేది ఆ తల్లిదండ్రులే..అలా తల్లిదండ్రులను గాలికి వదిలేస్తున్న వారిలో మెజార్టీ ప్రజలు ఉన్నత స్ధాయిలో వున్నవాళ్లే..పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు అనేక మంది వున్నారు. సమాజానికి నీతులు వల్లిస్తూ, తల్లిదండ్రులను చిత్రహింసలకు గురి చేస్తున్న దుర్మార్గులు, పులి తోలు కప్పుకున్న నక్క లాంటి మోసగాళ్లు అనేక మంది కొడుకుల రూపాల్లో వున్నారు. కన్న పాపానికి నిత్య నరకం చూపిస్తున్నాను. అమ్మానాన్నల పాలిట పరమ పాతకం చుట్టుకునేలా చేజేతులా చేసుకుంటున్నారు.తాము ముసలివాళ్లౌతాము..అప్పుడు కూడా మాకు ఇదే గతి వుంటుం దన్న విషయం మర్చిపోయి, జంతు వుల్లా ప్రవర్తిస్తున్నారు. తల్లిదండ్రుల కడుపులో కృష్ణులుగా పుట్టాల్సిన కొడుకులు కొందరు కంసులౌతు న్నారు.తల్లిదండ్రులనే చంపుతున్నారు.




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 1-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 04 రూ॥ 6.00



22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి ®

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034






22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

బుధవారం 01-04-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 04 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888









# దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన ప్రధాని నరేంద్రమోడీ

నేటిధాత్రి Exclusive



## చిన్నప్పటినుంచే ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం

- టీ స్టాల్‌లో తండ్రికి సహాయం
- బీజేపీలో అంచెలంచెలుగా ఎదిగిన నేత
- దేశంలో అత్యధిక కాలం పదవిలో కొనసాగిన రెండవ నేతగా రికార్డు
- 370 అధికరణం రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు
- అయోధ్య రామమందిర నిర్మాణ కల సాకారం
- త్రిపుల్ తలాక్ బిల్లుతో ముస్లిం మహిళలకు రక్షణ
- జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటింపజేసిన ఘనత
- ఫలితాలు చూపుతూ కొనసాగుతున్న సమర్థ పాలన
- అగ్రరాజ్యాలను అనువుగా మార్చుకున్న ఘనత




**హైదరాబాద్, నేటిధాత్రి:**
నరేంద్ర దామోదర్ దాస్ మోదీ ప్రస్తుతం మనదేశానికి 14వ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014 నుంచి ప్రధానిగా కొనసాగుతున్న ఆయన గతంలో 2001 నుంచి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన వారణాసి పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన రాష్ట్రీయ స్వయం స్వయంసేవక్‌గా తన కెరీర్‌ను ప్రారంభిం చిన ఆయన, దేశానికి అత్యధికకాలం పనిచేసిన కాంగ్రెస్సేతర ప్రధానిగా రికార్డు సృష్టించారు. మోదీ ఉమ్మడి ముంబయి రాష్ట్రంలోని వద్నానగర్ (ప్రస్తుతం గుజరాత్)లో 1950లో జన్మించారు. తండ్రిపేరు దామోదర్ దాస్ ముల్చంద్ మోదీ, తల్లి హీరాబెన్ మోదీ. వీరి ఆరుగురి సంతానం లో మోదీ మూడవ వారు. వద్నాగర్ రైల్వేస్టేషన్‌లో మోదీ తండ్రి టీ స్టాల్ నడిపేవారు. చిన్న వయ స్సులోనే తండ్రికి టీ అమ్మకాల్లో సహాయంగా పనిచేశారు. ఇది ఆయన కష్టపడే మనస్తత్వా న్ని సూచిస్తుంది. 1967లో నరేంద్ర మోదీ వద్నాగర్‌లో ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తిచేశా రు. చదువుకునే రోజుల్లో నాటకాలపై ఆసక్తి ప్రదర్శించే వారు. వక్తృత్వ పోటీల్లో చురుగ్గా పాల్గనేవారు. 1978లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టా పొందారు. 1983లో గుజరాత్ విశ్వవిద్యాలయం నుంచి పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తనకు ఎనిమిదేళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. లక్ష్మణరావు ఇనామ్‌దార్ ఆయన్ను బాల స్వ యం సేవక్‌గా చేర్చుకున్నారు. తర్వాత ఆయనే రాజకీయ గురువు అయ్యారు. 1971లో గుజరాత్‌లో ఆయన ఆర్ఎస్ఎస్ లో పూర్తికాల కార్యకర్తగా చేరారు. యుక్తవయస్సులో ఎన్‌సీసీలో పనిచేశారు. 1985లో ఆర్ఎస్ఎస్ ఆయన్ను బీజేపీకి కేటాయించింది. ఆయన పార్టీలో అంచెలంచె లుగా ఎదిగి 1998 నాటికి ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1990లో అద్వానీ రథయాత్ర, 1991-92లో మురళీమనోహర్ జోషి 'ఏక్తా యాత్ర'ల నిర్వహణలో సహాయపడ్డారు. 1995లో జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపులో కీలకపాత్ర పోషించారు. అదే ఏడాది ఆయన ఢిల్లీకి బదిలీ అయ్యారు. అక్కడ హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లలో పార్టీకి బాధ్యత వహించారు. 1998లో గుజరాత్‌లో బీజేపీ సంపూర్ణ మెజారిటీ సాధించి అధికారంలోకి రావడంలో కీలక పా త్ర పోషించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అదే ఏడాది బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందారు. 2001లో భుజ్‌లో భూకంపం సంభవించినప్పుడు ముఖ్యమంత్రి కేశూభాయ్ పటేల్ పనితీరు విమర్శలకు గురికావడం, దీనికి తోడు ఆయన ఆరోగ్యం క్షీణించడంతో నరేంద్ర మోదీని ముఖ్యమంత్రిగా నియమించారు. 2002 ఫిబ్రవరి 27న గోధ్రా సమీపంలో కరసేవకులున్న రైలు బోగీలను కొందరు మతోన్మాదులు



దగ్ధం చేయడంతో 60కి పైగా సజీవదహన మయ్యారు. దీంతో గోధ్రాలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లకు మోదీని బాధ్యుడిని చేసి ఏదోవిధంగా జైలుకు పంపాలని నాటి యూపీఏ ప్రభుత్వం చేసిన యత్నాలేవీ ఫలించలేదు. చివరకు సుప్రీంకోర్టు కూడా ఆయన నిర్దోషిగా స్పష్టం చేయడంతో కడిగిన ముత్యంలా బయటపడ్డారు. ఆయన గుజరాత్‌కు నాలుగు టర్మ్‌లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. గుజరాత్‌లో ఆయన చేపట్టినఅభివృద్ధి పనులు అందరి ప్రశంసలు అందుకున్నాయి. ఇవ్వాళ దేశవ్యాప్తంగా అభివృద్ధి అంటే గుజరాత్ నమూనా అనేది ఒక బ్రాండ్‌గా మారిపోయింది. 2014, 2019, 2024 సంవత్సల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని విజయపథంలో నడిపించారు. "సబ్ కా సాథ్, సబ్‌కా వికాస్" నినాదంతో అభివృద్ధి జాతీయ భద్రత, సామాజిక, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన తొలి ప్రధాని నరేంద్ర మోదీ కావడం విశేషం. మోదీ జీవితంపై స్వామి వివేకాంద ప్రభావం బలీయంగా వుండటం గమనార్హం.



1984 తర్వాత 2014లో మొట్టమొదటిసారి ఒక పార్టీకి పూర్తి మెజారిటీ లభించింది. ఈ మ ధ్యకాలంలో సంకీర్ణ ప్రభుత్వాలు పాలించాయి. అందువల్ల 1984-2014 మధ్యకాలాన్ని మనదేశ చరిత్రలో "సంకీర్ణ ప్రభుత్వాల శకం"గా పరిగణిస్తారు. మోదీ ప్రభుత్వం విదేశీ ప్రత్యక్ష పె ట్టుబడులను బాగా పెంచింది. యూపీఐ చెల్లింపులు, డిజిటల్ ఇండియా ద్వారా గ్రామీణ ప్రాం తాలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆయుష్మాన్ భారత్, పీఎం కి సాన్, ఉజ్వల యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, కొత్త హైవేలు, విమానాశ్రయాల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఐక్యరాజ్య సమితి ద్వారా జూన్ 21ని అంతర్జాతీయ యోగా సంవత్సరంగా గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు. ఎర్రబుగ్గ కార్ల చిహ్నాలను తొలగించి, "వీవీఐపీ సంస్కృతిని88 రద్దు చేశారు. లబ్దిదారులకు నేరుగా బ్యాం కు ఖాతాల్లో జమయ్యేలా చేసి మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించి, పారదర్శకత పెంచారు. హిం దూ సాంస్కృతిక వాదాన్ని రాజకీయాల్లో ప్రధాన స్రవంతిలోకి తెచ్చారు. 370 ఆర్టికల్ రద్దు ద్వారా జమ్ముకశ్మీర్ స్వతంత్రప్రతిపత్తి రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో వున్న తటస్థ విధానం నుంచి భారత దేశాన్ని అంతర్జాతీయ యవనికపై ఒక కీలక స్థానంలో నిలిపేలా ఆయన విధానం కొనసాగింది. దశాబ్దాలుగా నలుగుతున్న రామజన్మభూమి వివాదం సు ప్రీంకోర్టు తీర్పుతో ముగిసిన తర్వాత మోదీ ప్రభుత్వం "శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర" ట్రస్టును నియమించింది. 2024, జనవరి 22న

మోదీ చేతుల మీదుగా రామాలయ ప్రాణప్రతిష్ట జరిగింది. ఇది భారత సాంస్కృతిక చరిత్రలో ఒక మైలురాయి. ముస్లిం మహిళలకు రక్షణ కల్పిస్తూ "త్రిపుల్ తలాక్" చట్టాన్ని 2019లో అమల్లోకి తెచ్చారు. పరోక్ష పన్నులను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఒకే పన్ను జీఎస్టీని అమల్లోకి తెచ్చారు. నల్లధనం, దొంగనోట్ల నిర్మూలనకోసం రూ.500, రూ.1000 నోట్లను ఏకంగా రద్దుచేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది దేశాన్ని డిజిటల్ చెల్లింపుల వైపు మరల్చడానికి దోహదం చేసింది. సర్జికల్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాదంపై భారత్ తన విధానాన్ని మార్చుకున్నదన్న సంగతిని స్పష్టంగా తెలియజెప్పారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లలో మతపరమైన వేధింపులకు గురై భారత్‌కు వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, క్రిస్టియన్, జైన్, పార్సీ మతస్థులకు పౌరసత్వం కలిగించే సీఏఏ చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక బిల్లును 2023లో అమల్లోకి తెచ్చారు. దీన్నే నారీశక్తివందన్ అధినియంగా వ్యవహరిస్తున్నారు.

నరేంద్రమోదీ రచయిత కూడా. పిల్లల కోసం "ఎగ్జామ్ వారియర్స్" అనే పుస్తకాన్ని రాశారు. సోషల్ మీడియాలో ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ఫాలోవర్లు ఉన్న నాయకుల్లో ఆయన ఒకరు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నరేంద్ర మోదీకి ఇప్పటి వరకు వివిధ దేశాలనుంచి 29 కంటే ఎక్కువ పురస్కారాలు లభించాయి. చరిత్రలో అత్యధిక పురస్కారాలు సంపాదించిన భారతీయ నాయకుడిగా ఆయన రికార్డు సృ ష్టించారు. వీటితో పాటు ఐక్యరాజ్య సమితి నుంచి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' (2018) అవార్డును కూడా అందుకున్నారు. ఈ అంతర్జాతీయ అవార్డులు కేవలం వ్యక్తిగతమైనవి కావు. ఇవి మనదేశానికి, ఆయా దేశాలకు మధ్య వున్న బలమైన సంబంధాలకు ప్రతీకలు. ప్రపంచ వేదికపై భారత్ ఒక శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్నదని ఈ అవార్డులు నిరూపిస్తున్నాయి. సౌదీ అరేబియా, యూఏఈ, పాలస్తీనా వంటి ముస్లిం దేశాలు తమ దేశ అత్యున్నత పురస్కారాలను ప్రదా నం చేయడం ద్వారా మనదేశంతో వున్న మైత్రిని చాటాయి. రష్యా, ఫ్రాన్స్, అమెరికా వంటి దే శాలు ఆయన నాయకత్వాన్ని గుర్తించడం ప్రపంచ శాంతిలో భారత్ పాత్రను ప్రతిబింబిస్తుంది. ఆయనకు పలు విదేశీ విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్, టైమ్ మ్యాగజైన్లు పలుమార్లు ఆయన్ను ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుల్లో ఒకరిగా గుర్తించాయి. 2014లో ప్రధానిగా పదవీ స్వీకారం చేసిన తర్వాత ఇప్పటివరకు ఆయన 99 విదేశీ పర్యటనలు జరిపి 79 దేశాలను సందర్శించారు. ఆయన విదేశీ పర్యటనలు కేవలం దౌత్య సంబంధాలకే కాకుండా రక్షణ, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో భారత్ యొక్క గ్లోబల్ ఇమేజ్‌ను పెంచడానికి దోహదం చేస్తున్నాయి.

మార్చి 30 నాటికి ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా అత్యధిక కాలం నాయకత్వం వహించిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించారు. ఆయన అప్పటివరకు 8932 రోజులు పదవిలో కొనసాగారు. అంతకు ముందు సిక్కిం ముఖ్యమంత్రిగా (1994-2019) పవన్ కుమార్‌చామ్లింగ్ 8930 రోజులు, నవీన్ పట్నాయక్ (2000-2024) ఒడిశా ముఖ్యమంత్రిగా 8848 రోజులు, జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా (1977-2000) 8234 రోజులు పద వుల్లో కొనసాగారు. ప్రధానమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన జాబితాలో మోదీ రెండో స్థానంలో వున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ 16 సంవత్సరాల 286రోజులు (6130) రోజులు ప్రధాని గానిగా పనిచేశారు. ఆయనే ఇప్పటివరకు మనదేశానికి ప్రధానిగా ఎక్కువ కాలం కొనసాగారు. 2025 జులై 25న ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డును అధిగమించి మోదీ రెండో స్థానానికి ఎదిగారు. ఇందిరాగాంధీ ఒకే విడతలో 11ఏళ్ల 59 రోజులు ప్రధాని పదవిలో వున్నారు. వరుసగా మూడుసార్లు ఎన్నికై అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి కాంగ్రెస్సేతర నాయకుడిగా రికార్డు సృష్టించారు. 2001నుంచి నేటి వరకు ఒక్కరోజు కూడా విరామం లేకుండా ప్రభుత్వాధినేత గా పనిచేస్తున్న ఏకైక నాయకుడు. రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో పార్టీని ఆరుసార్లు విజయప థంలో నడిపించిన ఘనత ఆయనది.

మొత్తంమీద చెప్పాలంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను మలచాలన్న లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ప్రణాళికలు రచించి అమలు చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వున్న భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందనుందన్న అంచనాలున్నాయి.




# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY


Scan QR to hear and read this news in our Netidhatri


బుధవారం 1-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 04 రూ॥ 6.00


# Prime Minister Narendra Modi: Enhancing The Nation's Prestige






చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888






- Associated with the RSS since childhood
- Assisted his father at a tea stall
- Holds the record as the second longest-serving leader in the country's history
- Took bold decisions, such as the abrogation of Article 370
- Realized the dream of constructing the Ayodhya Ram Mandir
- Ensured protection for Muslim women through the Triple Talaq Bill



## A leader who rose through the ranks within the bjp

- Credited with having June 21st declared as International Yoga Day
- Continues to provide effective governance that delivers tangible results
- Successfully cultivated favorable relations with global superpowers

HYDERABAD, NETIDHATHRI :
Narendra Damodardas Modi currently serves as the 14th Prime Minister of our country. Having served as Prime Minister since 2014, he previously held the office of Chief Minister of Gujarat from 2001 to 2014. Currently, he represents the Varanasi parliamentary constituency. Having begun his career as a Rashtriya Swayamsevak (RSS volunteer), he has set a record as the longest-serving non-Congress Prime Minister in the nation's history. Modi was born in 1950 in Vadnagar (currently in Gujarat), which was then part of the undivided Bombay State. His father's name was Damodardas Mulchand Modi, and his mother's name was Heeraben Modi. Modi is the third of their six children. His father ran a tea stall at the Vadnagar railway station. At a very young age, he assisted his father in selling tea. This demonstrates his hardworking nature. In 1967, Narendra Modi completed his higher secondary education in Vadnagar. During his student days, he displayed a keen interest in theatre and actively participated in elocution competitions. He earned a bachelor's degree from the University of Delhi in 1978. In 1983, he completed his post-graduation in Political Science from Gujarat University. He was introduced to the RSS at the age of eight. Laxmanrao Inamdar inducted him as a Bala Swayamsevak (child volunteer); Inamdar later became his political mentor. In 1971, he joined the RSS in Gujarat as a full-time Karyakarta (worker). During his youth, he served in the NCC. In 1985, the RSS deputed him to the BJP. He rose through the party ranks, eventually becoming the General Secretary by 1998. He assisted in organizing Advani's Rath Yatra in 1990 and Murli Manohar Joshi's 'Ekta Yatra' in 1991–92. He played a pivotal role in the BJP's victory in the Gujarat Assembly elections held in 1995. That same year, he was transferred to Delhi, where he assumed responsibility for party affairs in Haryana and Himachal Pradesh. In 1998, he earned widespread acclaim for playing a crucial role in helping the BJP secure an absolute majority and come to power in Gujarat. That same year, he was promoted to the position of BJP General Secretary. In 2001, following the earthquake in Bhuj—during which Chief Minister Keshubhai Patel's performance drew criticism, compounded by his deteriorating health—Narendra Modi was appointed as the Chief Minister. On February 27, 2002, near Godhra, religious fanatics set fire to train coaches carrying Kar Sevaks (volunteers), resulting in the death of over 60 people who were burned alive. This incident triggered riots in Godhra. The then UPA government's attempts to hold Modi responsible for these riots and somehow send him to jail ultimately proved futile. Eventually, with the Supreme Court also affirming his innocence, he emerged completely vindicated.

He served as the Chief Minister of Gujarat for four terms. The developmental initiatives he undertook in Gujarat garnered widespread acclaim. Today, across the nation, the "Gujarat Model" has evolved into a distinct brand synonymous with development. He steered the BJP to victory in the Lok Sabha elections held in 2014, 2019, and 2024. Under the slogan "Sabka Saath, Sabka Vikas" (Support of All, Development for All), he focused his efforts on development, national security, and social welfare programs. It is noteworthy that Narendra Modi is the first Prime Minister to have been born after India attained independence. Furthermore, the profound influence of Swami Vivekananda on Modi's life is a significant aspect worth noting.

In 2014—for the first time since 1984—a single political party secured an absolute majority. During this period, coalition governments were in power. Consequently, the years between 1984 and 2014 are regarded in our nation's history as the "Era of Coalition Governments." The Modi government significantly boosted Foreign Direct Investment (FDI). Through initiatives such as UPI payments and Digital India, internet connectivity was made accessible even to rural areas. Schemes like Ayushman Bharat, PM Kisan, and Ujjwala Yojana were introduced. The construction of Vande Bharat Express trains, new highways, and airports is proceeding at a rapid pace. He played a pivotal role in securing the United Nations' recognition of June 21st as the International Day of Yoga. By removing the red beacons from official vehicles, the "VVIP culture" was abolished. Transparency was enhanced by ensuring that benefits were deposited directly into beneficiaries' bank accounts, thereby minimizing the involvement of intermediaries. He brought Hindu cultural nationalism into the political mainstream. He took bold decisions, such as revoking the special autonomous status of Jammu and Kashmir through the abrogation of Article 370. Moving away from the nation's previous policy of neutrality, his diplomatic approach positioned India as a key global player on the international stage. Following the Supreme Court verdict that resolved the decades-long Ram Janmabhoomi dispute, the Modi government constituted the "Shri Ram Janmabhoomi Teerth Kshetra" Trust. On January 22, 2024, the consecration ceremony (Prana Pratishtha) of the Ram Temple was performed by Modi. This stands as a historic milestone in India's cultural history. Providing protection to Muslim women, the "Triple Talaq" law was brought into force in 2019. Abolishing indirect taxes, a single nationwide tax—GST—was implemented. In a sensational move aimed at eradicating black money and counterfeit currency, a decision was taken to demonetize 500 and 1000 rupee notes. This initiative played a pivotal role in steering the nation toward digital payments. Through surgical strikes, it was unequivocally demonstrated that India had shifted its policy regarding terrorism. The Citizenship Amendment Act (CAA) was enacted to grant citizenship to Hindus, Sikhs, Buddhists, Christians, Jains, and Parsis who had migrated to India from Pakistan, Bangladesh, and Afghanistan after facing religious persecution. In 2023, a historic bill was enacted to provide 33% reservation for women in legislative bodies; this legislation is known as the 'Nari Shakti Vandan Adhiniyam.'

Narendra Modi is also an author; he penned a book titled "Exam Warriors" specifically for children. He ranks among the global leaders with the largest following on social media platforms.

To date, Narendra Modi has received over 29 awards from various nations. He has set a historical record as the Indian leader to have garnered the highest number of accolades. In addition to these, he also received the 'Champions of the Earth' award (2018) from the United Nations. These international awards are not merely personal honors; rather, they serve as symbols of the robust diplomatic ties shared between our nation and these respective countries. These awards stand as a testament to India's emergence as a formidable power on the global stage. Muslim nations such as Saudi Arabia, the UAE, and Palestine have demonstrated their friendship with our country by conferring their highest national honors upon him. The recognition of his leadership by nations like Russia, France, and the United States reflects India's pivotal role in global peace. Several foreign universities have conferred honorary doctorates upon him. The world-renowned Forbes and TIME magazines have, on multiple occasions, recognized him as one of the most powerful leaders in the world. Since assuming office as Prime Minister in 2014, he has undertaken 99 foreign tours and visited 79 countries to date. His foreign visits serve not merely to foster diplomatic ties but also contribute significantly to enhancing India's global image across the sectors of defense, investment, and technology.

As of March 30, he set a record as the first Indian to have served the longest cumulative tenure as both a State Chief Minister and the country's Prime Minister. By that date, he had remained in office for a total of 8,932 days. Prior to this, Pawan Kumar Chamling had served as the Chief Minister of Sikkim (1994–2019) for 8,930 days; Naveen Patnaik as the Chief Minister of Odisha (2000–2024) for 8,848 days; and Jyoti Basu as the Chief Minister of West Bengal (1977–2000) for 8,234 days. In the list of individuals who have served the longest tenure specifically as Prime Minister, Modi currently holds the second position. Jawaharlal Nehru served as Prime Minister for 16 years and 286 days (a total of 6,130 days). To date, he remains the longest-serving Prime Minister of our country. On July 25, 2025, Modi surpassed Indira Gandhi's record to rise to the second position on this list. Indira Gandhi held the office of Prime Minister for a continuous tenure of 11 years and 59 days. Modi set a record as the first non-Congress leader to serve as Prime Minister for the longest duration, having been elected for three consecutive terms. He is the only leader to have served as a Head of Government continuously—without a single day's break—from 2001 to the present day. He holds the distinction of having led his party to victory six times at both the state and central levels.

Overall, the Modi government is formulating and implementing plans with the ambitious goal of transforming India into a developed nation by 2047. Currently the world's fifth-largest economy, India is projected to soon emerge as the third-largest economy globally.



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



బుధవారం 1-04-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 04 రూ॥ 6.00

# మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ





హైదరాబాద్, నేటిధాత్రి:
మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.
మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో ప్రత్యేక మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సూచనను అధికారులతో కలిసి సమగ్రంగా విశ్లేషిస్తామని తెలిపారు. విలువైన సలహాలు ఇచ్చిన వారితో దశలవారీగా కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు నేరుగా సంప్రదింపులు జరుపుతారని చెప్పారు.
మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేజ్-1, ఫేజ్-2లో చేపట్టాల్సిన పనులకు సంబంధించి స్పష్టమైన రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.
డిఫెన్స్ భూముల అంశం, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్ల తుది రూపకల్పన, బ్యాంకర్లతో చర్చలు వంటి పనులను విభాగాల వారీగా విభజించుకుని వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకుని అధికారులు ఉత్సాహంగా పని చేయాలని పిలుపునిచ్చారు.
ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన లేదా ఇతర అవసరాలు ఉన్నా సబ్ కమిటీ సభ్యులు 24 గంటలూ అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు.
సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి భరోసా

- తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలి
- మార్కెట్ యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



హైదరాబాద్, నేటిధాత్రి
అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.
మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, "తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు. తడిసిన పసుపును కోతలు లేకుండా పూర్తి తూకంతో కొనుగోలు చేయాలి" అని మార్కెట్ యార్డు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు చేరుతోందని, ప్రస్తుతం 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు వచ్చాయని, అందులో 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాల కారణంగా 70-80 కుప్పలు తడిశాయని, దాంతో దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందని వెల్లడించారు. పసుపు రక్షణ కోసం 1,500 టార్పాలిన్ల పంపిణీకి బిడ్డింగ్ పూర్తయిందని, రైతు లకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు.

## నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

- ఇక శాశ్వత రాజధానిగా అమరావతి
- ఇది తెలుగువారికి గర్వకారణం: టీడీపీ ఎంపీలు





న్యూఢిల్లీ, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రజల శాశ్వత రాజధానిగా అమరావతి నిలవనుందని, ఇందుకు చట్టబద్ధత కల్పించే కీలక బిల్లు బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు టీడీపీ ఎంపీలు వెల్లడించారు. లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం న్యూఢిల్లీలో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. అమరావతి తీర్మానానికి ఇప్పటికే శాసనసభ ఆమోదం లభించిందని, ఇప్పుడు పార్లమెంట్ ఆమోదం అనంతరం ప్రజల రాజధానిగా అమరావతి మరింత బలపడుతుందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. "ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకు మరింత భరోసా లభిస్తుంది. రైతులు నమ్మకంతోనే రాజధానికి భూములు ఇచ్చారు. రాష్ట్ర పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుంది" అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించిందని, జగన్‌మోహన్ రెడ్డి మొదట రాజధానికి 30 వేల ఎకరాలు అంటూనే, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. "ఇప్పుడు జగన్ అసెంబ్లీకి వచ్చినా, రాకున్నా ప్రజలు పట్టించుకోరు" అని వ్యాఖ్యానించారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై స్పష్టతే లేదని, ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు.

### రైతుల త్యాగానికి ఇది గౌరవం

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, "లోక్‌సభకు అమరావతి బిల్లు రావడం ఒక ఆంధ్రుడిగా నాకు గర్వకారణం" అని అన్నారు. 2014లో చంద్రబాబు పిలుపునిచ్చినప్పుడు రైతులు స్వచ్ఛందంగా 30 వేల ఎకరాల భూములు ఇచ్చారని, దేశంలో ఇలాంటి ఉదాహరణ మరెక్కడా లేదని గుర్తుచేశారు. అమరావతి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. "ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుంది. అమరావతి కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు పాదాభివందనం చేస్తున్నాం" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అసెంబ్లీలో ప్రజా సమస్యలకు చోటివ్వలేదు

- కేరళ ప్రచారం కోసమే 30న అసెంబ్లీ వాయిదా: హరీశ్‌రావు
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలు చూపుతూ అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీశ్‌రావు ఆరోపించారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని, టీ బ్రేక్ పేరుతోనో, ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుంచి వస్తున్నాడని మరోరోజు అంటూ సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, "ఒకరోజు పెళ్లి ఉందని, ఇంకోరోజు ఫైనాన్స్ మంత్రి ప్రిపేర్ అవుతున్నాడని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా? ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా?" అని ప్రశ్నించారు.
ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని నాలుగు గంటలు సభ నిలిపివేశారని మండిపడ్డారు. కేరళ ఎన్నికల ప్రచారం కోసమే శాసనసభను 30వ తేదీనే మూసివేశారని, కేరళ ఎన్నికలు సీఎం రేవంత్ రెడ్డికి ముఖ్యమో గానీ తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభే ముఖ్యమని అన్నారు.
శాసనసభలో "పహిల్వాన్లు" అని సీఎం మాట్లాడటం, మరో సభ్యుడు "కత్తులతో తలలు తీసేస్తాం" అని వ్యాఖ్యానించడం వంటి అంశాలను ఎథిక్స్ కమిటీకి ఎందుకు రిఫర్ చేయలేదని ప్రశ్నించారు. "రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష వాడారు. అది ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రాదా?" అని నిలదీశారు.
"అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటాం" అని హరీశ్‌రావు హెచ్చరించారు.

### కాళేశ్వరంపై బురదజల్లే ప్రయత్నం

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చిందని, కేంద్ర మంత్రులు, సుప్రీం కోర్టు సైతం ఈ ప్రాజెక్టును ప్రశంసించాయని గుర్తుచేశారు.
నితిన్ గడ్కరీ, పీవీ నరసింహారావు వంటి ప్రముఖులు కాళేశ్వరాన్ని తెలంగాణకు వరప్రదాయినిగా అభివర్ణించారని పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన ఎకనామిక్ సర్వేలో కూడా కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణం పెరిగిందని స్పష్టం చేసిందన్నారు.
అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గత రెండేళ్లలో వేల ఎకరాల సాగుభూమి విస్తరించిందని నివేదిక పెట్టారని గుర్తు చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీకి తీసుకువచ్చే గోదావరి నీళ్లు కూడా కాళేశ్వరం నుంచే వస్తున్నాయన్న విషయం మర్చిపోవద్దన్నారు.
"ఒక్క రూ.50 కోట్లు ఇస్తే మరో 2 లక్షల ఎకరాలకు ఆయకట్టు అందుతుంది. రెండేళ్లుగా దాదాపు 20 లేఖలు రాసినా స్పందన లేదు" అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. "మా మీద కోపం ఉంటే తీర్చుకోండి, కానీ రైతుల మీద చూపొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

- తక్షణమే సమస్య పరిష్కరించండి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ



హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని, గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందని, తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20 శాతం మాత్రమే ఉండగా, ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నప్పటికీ, రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడిందని చెప్పారు. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు 'డ్రై అవుట్' పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని, దీని వల్ల ప్రజా రవాణాలో అంతరాయం ఏర్పడి ప్రజల్లో ఆందోళన నెలకొన్నదని పేర్కొన్నారు.
ప్రైవేట్ కంపెనీలకు ఖాళీల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని, ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటులో ఉంచాలని, అలాగే ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు సజావుగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

- అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- గ్రామీణాభివృద్ధికి రాష్ట్రానికి మరో గుర్తింపు



అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.
ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పవన్ కళ్యాణ్ తెలిపారు.
అదేవిధంగా, సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనోపాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా చెమ్ముళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించిందని చెప్పారు.
మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచిందన్నారు.
గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కళ్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

- నేటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపు
- కేజీకి రూ.30 మార్జిన్ ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో పౌల్ట్రీ కంపెనీలు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇస్తుండేవని, దాదాపు ఇరవై ఏళ్లుగా ఇదే విధానం కొనసాగిందని, అయితే ఇటీవల ఆ మార్జిన్‌ను రూ.16కు తగ్గించారని దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో షాపుల నిర్వహణ ఖర్చులు, కార్మిక వ్యయం, రవాణా భారాలు పెరిగిన నేపథ్యంలో కేజీ చికెన్‌పై కనీసం రూ.30 మార్జిన్ ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. తక్కువ మార్జిన్ కారణంగా వ్యాపారుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని, ప్రస్తుత లాభాలతో షాపులను కొనసాగించడం కష్టసాధ్యమైందని సంఘం నాయకులు పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

- రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా
- అక్రమ కట్టడాలు, రోడ్డు ఆక్రమణలపై కఠిన చర్యలు




హైదరాబాద్, నేటిధాత్రి:
భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ రియల్ ఎస్టేట్ మాఫియా, అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది.
రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.
అదేవిధంగా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను కూడా ఏర్పాటు చేశారు.
ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ--మియాపూర్ ప్రధాన రహదారిపై కూడా హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు.
ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా రెండు నెలల ముందే నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీంతో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి కొంత ఉపశమనం లభించింది.
ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని కూడా హైడ్రా రక్షించింది. ఒక లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించగా, సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.

## కాగ్‌తో కాంగ్రెస్ ఆర్థిక వైఫల్యం బట్టబయలు

- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు: కవిత
- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి





హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రోజువారీ ఖర్చులకే ఆర్బీఐ వద్ద చేయి చాచాల్సిన దుస్థితి తీసుకువచ్చిందని మండిపడ్డారు. కాగ్ 2024-25 నివేదికతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న ఆర్థిక విధ్వంసం బట్టబయలైందని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఎన్నికల ముందు "సంపద పెంచుతాం.. పేదలకు పంచుతాం" అని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం అప్పులతోనే పాలన సాగిస్తోందని విమర్శించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రెండు రోజులు మినహా మిగతా అన్నిరోజులూ ఆర్బీఐ నుంచి చేబదులు తెచ్చి రాష్ట్రాన్ని నెట్టుకురావడం సిగ్గుచేటని అన్నారు.
ఏడాది కాలంలోనే రూ.1.30 లక్షల కోట్లు చేబదులు అప్పులు తెచ్చారని, వాటిలో రూ.6 వేల కోట్లు ఆర్థిక సంవత్సరం ముగిసినా చెల్లించలేదని కాగ్ స్పష్టం చేసిందన్నారు. నెలకు రూ.12 వేల కోట్ల సొంత ఆదాయం ఉన్న రాష్ట్రం కనీస రోజువారీ అవసరాల కోసం కూడా రూ.1.38 కోట్ల బ్యాలెన్స్ మెయింటెన్ చేయలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు.
ఇప్పటికే రాష్ట్రంపై రూ.8.65 లక్షల కోట్ల అప్పు భారం మోపారని, ప్రతి కుటుంబంపై దాదాపు రూ.9 లక్షల అప్పు భారాన్ని మోపినట్టేనని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి ఆర్థిక సంక్షోభంలో కూడా "మిగులు బడ్జెట్" అంటూ ప్రజలను మోసగిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా ప్రచార ఆర్భాటాలు మానేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు.

### రైతులను ఆదుకోవాలి

రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, నిర్మల్ జిల్లాల్లో కోతకు సిద్ధంగా ఉన్న పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. మొక్కజొన్న, మామిడి, నువ్వులు, పసుపు, వరి పంటలకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షాలతో రైతుల కష్టం నేలపాలైందని, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, పంట నష్టానికి తగిన నష్టపరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.

## తెలంగాణలో ఐదు రోజులపాటు వర్షాలు..

### వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రానున్న ఐదురోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ద్రోణి, గాలి అనిశ్చితితో పాటు ఉపరితల చక్రవాకం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని ఆ ప్రకటనలో తెలిపింది. మంగళ, బుధ వారాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది. ఈ సందర్భంగా గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి ధర్మరాజు వెల్లడించారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక చేయూత : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.





నర్సంపేట, నేటిధాత్రి:
మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక చేయూతగా తోడ్పడుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) నర్సంపేట డిపోలో మంగళవారం మహాలక్ష్మి సంబురాలు ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెగ్యులర్‌గా బస్సుల్లో ప్రయాణం చేసే మహిళా ప్రయాణికులను శాలువాలు, బహుమతులతో సన్మానించారు. మహాలక్ష్మి పథకం ద్వారా నర్సంపేట డిపో పరిధిలో 2 కోట్లు 49 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి సుమారు రూ.106 కోట్లు ఆదా చేసుకున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గణేష్, ఆర్డీవో ఉమారాణి, మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, మహిళా సమాఖ్య సభ్యులు, డిపో అధికారులు, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండంపల్లి గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం




మల్లాపూర్ , నేటిధాత్రి:
గుండంపల్లి గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఏ డి ఈ జక్కుల అమరేందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య మార్కెట్ చైర్మన్ అంత దుపుల పుష్పలత నర్సయ్య, రాఘవపేట సెక్షన్ ఏఈ సిరిపురం సంతోష్ కుమార్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, లైన్ మెన్ లక్ష్మణ్, ఏఎల్ఎం వినీత్, సిబ్బంది, ఉప సర్పంచ్ గంగాధర్, మామిడి లక్ష్మారెడ్డి, జక్కుల కొమురయ్య, గంగారెడ్డి, గంగాధర్, విజయ్, నరేష్, అంజయ్య, రాజేందర్, మిద్దె అంజయ్య, అనిల్, వీడీసీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ డి ఈ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్‌లను స్వయంగా మార్చేందుకు ప్రయత్నించకూడదని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని రైతులకు సూచించారు.
అలాగే గుండంపల్లి గ్రామంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక ముఖ్య సమస్యకు పరిష్కారం లభించింది. పోచమ్మ దేవాలయం నుండి వైకుంఠ ధామం వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వీధి దీపాలు వెలిగే విధంగా లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమస్య పరిష్కారంపై సర్పంచ్ మరియు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం



చిట్యాల, నేటిధాత్రి :
చిట్యాల మండలం లోని ఒడి తల గ్రామం లో మంగళవారం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్(సేంద్రియ వ్యవసాయం)లో భాగంగా
ఒడితల రైతు వేదిక లో ఏవో (.శ్రీనివాన్ రెడ్డి),ఏఈఓ(.రమణకుమార్), షార్ప్ ఎన్జీవో జిల్లా నోడల్ ఆఫీసర్ (మణికుమార్) ఒడితల, కొత్తపేట,లక్ష్మీపూర్ తండా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లు పాల్గొనడం జరిగింది. వీరి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించి రైతులకు మరియు కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయంపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా అధిక పురుగుమందుల వాడకం వలన కలిగే నష్టాల గురించి వివరిస్తూ రైతులు ఫర్టిలైజర్ మరియు పురుగుమందుల విచ్చలవిడి వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలని అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి పలు రకాల సేంద్రియ పదార్థాల తయారీ విధానాలను రైతులకు వివరించడం జరిగింది. రైతులకు ఎన్ ఏం ఎన్ ఎఫ్ కిట్ (ఒక కర పుస్తకం, టోపీ, నోట్ పాడ్, పెన్,ఐడి కార్డు, క్యాలెండరు,జ్యూట్ బ్యాగ్) అందచేయడం జరిగింది.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అవినీతి, అక్రమాల్లో హరీష్ రావుకు వాటా

- ●గూడెం మధుసూదన్ రెడ్డి కోట్ల మైనింగ్ అక్రమాలు చిన్న తప్పా ?
- ●పటాన్ చెరు ప్రాంతంలోని చెట్లు, గుట్టలు రాళ్లకు అడిగినా మహిపాల్ రెడ్డి ఆయన తమ్ముడి అవినీతి, అక్రమాల బాగోతం చెబుతారు



నేటిధాత్రి, పాటన్ చేరు:
పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలను మాజీ మంత్రి హరీష్ రావు వెనకేసుకొని రావడం బాధాకరం. అసెంబ్లీలో మైనింగ్ పై చర్చ జరిగిన సందర్భంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి చేసిన వందల కోట్ల రూపాయల అవినీతిని చిన్న తప్పు అని ప్రస్తావించడం బాధాకరం. హరీష్ రావు నిజాయితీ పరుడైతే గూడెం మధుసూదన్ రెడ్డి మైనింగ్ అవకతవకలపై సిబి సీఐడికి ఎంక్వేయిరి, సీట్ వేయాలని కోరాలి..పటాన్ చెరు ప్రాంతంలోని చెట్లు గుట్టలు రాళ్లకు అరిగిన మహిపాల్ రెడ్డి ఆయన తమ్ముడి అవినీతి, అక్రమాల బాగోతం చెబుతారు. హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడే లక్డారంలో అక్రమ మైనింగ్ జరిగింది, అప్పటి మైనింగ్ అధికారులు క్లోజర్ లెటర్ ఇవ్వడం నిజం కాదా ? 380కోట్ల అక్రమ మైనింగ్ సంపాదన చిన్న విషయమా..మహిపాల్ రెడ్డి కబ్జాలు, అక్రమ మైనింగ్ లో హరీష్ రావుకు భాగస్వామ్యం, వాటా ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. వందల.కోట్ల రూపాయల స్కాం జరిగితే ఏం చేశారు. ఇంద్రేశం 450 సర్వేనంబర్ లో 1.12ఎకరాల భూమి, పోచారం సర్వే నంబర్ 62లో వంద ఇళ్లు, భూ కబ్జాలతో వందల, వేల కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడిన ఎమ్మెల్యే, అనుచరులపై చర్యలేవి. పాటి గ్రామంలోని ఆనంద్ నగర్ లో ఎమ్మెల్యే మేనల్లుడు జంగారెడ్డి కబ్జాచేసి ప్లాట్ల ఓనర్లపై దౌర్జన్యం చేస్తే హైడ్రా కాపాడింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన అక్రమాలకు వాళ్లు ఇళ్లలో కన్నా జైళ్లలోనే ఎక్కువ రోజులు ఉండాలి. కల్వకుంట్ల కవిత 5 నెలలు జైలులో ఉంటే బాధపడని హరీశ్ రావుకు గూడెం మధుసూదన్ రెడ్డి నెల రోజుల జైలుకే బాధపడడం సిగ్గుచేటు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆయన తమ్ముడు మధుసూదన్ రెడ్డికి సంబంధించిన లక్ష గజాల డాక్యుమెంట్లు, కిలోల కొద్దీ బంగారం, వేల కోట్ల ఆస్తుల పత్రాలను ఈడీ అటాచ్ చేయడం దేశంలోనే మొదటి సారి. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అవినీతి, అక్రమాలు, భుజబాలపై పోరాడుతాం అని తెలిపారు



# సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభం

సిరిసిల్ల టౌన్, నేటిధాత్రి :
సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ఎంసెట్ కోచింగ్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎంసెట్ కోచింగ్ కు ఇదే కళాశాలలో చదివి న పూర్వ విద్యార్థులు ( 1977 – 1979) వ సంవత్సరంలో చది విన పూర్వ విద్యార్థులు నాగుల రవి (రిటైర్డ్ మైనింగ్ డైరెక్టర్) మరియు పత్తిపాక మదన్ ( రిటైర్డ్ ఇంజనీర్) ఈ కార్యక్రమాన్ని కో–ఆర్డినేటర్ గా గాజుల ప్రతాప్ (రిటైర్డ ప్రిన్సిపాల్) వారు నిర్వహించే ఉచిత ఇంజనీరింగ్ కోచింగ్ పేద విద్యార్థు లకు అనగా జిల్లాలోని గవర్నమెంట్ జూనియర్ క ళాశాల లో చదివే సైన్స్ విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ఉచిత ఎంసెట్ కోచింగ్ తో పాటు ఉచిత మెటీరియల్ అందిస్తున్నారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థు లు ఉపయోగించుకొని భవిష్యత్తు లో ఉన్నత శిఖరాల్లో ఎదగాలని వారి ఆలోచన. ఇట్టి అవకాశాన్నిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ కె విజయ రఘునందన్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, మరియు అధ్యాపకులు బుర్ర వెంకటేశం ,సామల వివేకానంద , రవీందర్,గంట్యాల రాజశేఖర్ ,కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరాంపూర్ లో కోతుల ఉపద్రవం పెరుగుతోంది



శ్రీరాంపూర్ , నేటిధాత్రి:
ఇటీవల మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల్ శ్రీరాంపూర్ కార్పొరేటర్ పరిధిలో కాలంలో కోతుల సంఖ్య ఎక్కువగా పెరిగింది. గ్రామంలోని ప్రజల ఇళ్ల పైకప్పులు చెట్లు మరియు పొలాల్లో కోతులు తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇళ్లల్లో ఉంచిన పండ్లు కూరగాయలు ఆహార పదార్థాలను కోతులు తీసు కెళు తున్నాయని అందరూ చెబుతున్నారు.
పిల్లలు పాఠశాలకు వెళ్లే సమయంలో కూడా కోతులు చిన్నపిల్లల శదగ్గరికి రావడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండిన పంటలను కూడా కోతులు నాశనం చేస్తున్నాయని తెలిపారు.
ఈ సమస్యపై గ్రామ ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.కోతులను అడవి ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ కోరుతున్నారు. అధికారులు త్వరలో ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గుట్ట మున్సిపాలిటీ బడ్జెట్



యాదగిరిగుట్ట నేటిధాత్రి:
యాదగిరిగుట్ట మునిసిపాలిటీ 2026 27 నంబంధించిన బడ్జెట్ సంబంధించిన పూర్తి వివరాలను పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. బడ్జెట్ అంచనా సమావేశా సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సభ్యులందరూ ఆమోదం తెలిపారు.
జనరల్ ఫండ్ ఆదాయం 6.83 కోట్లు, ప్రభుత్వ గ్రాండ్స్ ద్వారా ఆదాయం 18.90 కోట్లు, మొత్తం ఆదాయం 25 కోట్ల 75 లక్షలు..
ఖర్చులు: సీసీ చార్జెస్ 1.20 కోట్లు, పరిశుద్ధ నిర్వహణ 1.16 కోట్లు, వాటర్ సప్లై నిర్వహణ 0.46 కోట్లు, పరిపాలన ఖర్చు 0.52 కోట్లు, ప్రజా సౌకర్యాలు 0. 23 కోట్లు, వార్డుల వారిగా అభివృద్ధి ఖర్చు 0.28 కోట్లు, మరియు ఇతర ఖర్చులు మొత్తం ఖర్చు 6.60కోట్లు.. ఇట్టి బడ్జెట్ను కమిటీ ముందు ప్రవేశపెట్టగా పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇట్టి సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్, యాదగిరిగుట్ట కౌన్సిలర్స్ అందరూ పాల్గొన్నారు.

# క్లిష్టమైన బ్రెయిన్ సర్జరీ సక్సెస్



## బ్రెయిన్ అన్యూరిజంపై విజయం, రోగికి పునర్జన్మ ప్రసాదించిన న్యూరో సర్జన్లు.

హనుమకొండ జిల్లా నేటిధాత్రి:
ఆకస్మికంగా వచ్చే తీవ్రమైన తలనొప్పిని నిర్లక్ష్యం చేయడం ప్రాణాంతకం కావచ్చునని మలక్‌పేట యశోద హాస్పిటల్ వైద్యులు హెచ్చరించారు. అత్యంత క్లిష్టమైన 'బ్రెయిన్ అన్యూరిజం' (మెదడులోని రక్తనాళం ఉబ్బి పగిలిపోవడం) సమస్యతో ప్రాణాపాయ స్థితిలో చేరిన ఒక 49 ఏళ్ల వ్యక్తికి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి వైద్య బృందం ప్రాణాలను కాపాడింది.
?మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
తీవ్రమైన తలనొప్పితో ఆసుపత్రిలో చేరిన రోగికి పరీక్షలు నిర్వహించగా, మెదడులోని ప్రధాన రక్తనాళం ఉబ్బి (అన్యూరిజం) పగిలిపోవడం వల్ల రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్ నేతృత్వంలోని వైద్య బృందం తక్షణమే స్పందించింది.
అన్యూరిజం నిర్మాణం సంక్లిష్టంగా ఉండటంతో సాధారణ పద్ధతులు సాధ్యం కాలేదు. దీనితో వైద్యులు 'ఓపెన్ బ్రెయిన్ మైక్రో సర్జికల్ క్లిప్పింగ్' నిర్వహించాలని నిర్ణయించారు. టైటానియం క్లిప్‌ను ఉపయోగించి పగిలిన రక్తనాళాన్ని విజయవంతంగా మూసివేసి, మెదడుకు రక్త ప్రసరణను పునరుద్ధరించారు. ఈ చికిత్సలో డాక్టర్ వంశీ రెడ్డి బృందం కీలక పాత్ర పోషించింది.
అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రోగి ఎటువంటి నరాల సంబంధిత లోపాలు లేకుండా వేగంగా కోలుకున్నారు. సర్జరీ జరిగిన కేవలం ఐదు రోజుల్లోనే రోగి స్వయంగా నడుచుకుంటూ డిశ్చార్జ్ కావడం విశేషం. మలక్‌పేట యశోదలో అందుబాటులో ఉన్న 24/7 న్యూరో క్రిటికల్ కేర్ వసతుల వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులు సాధ్యమవుతున్నాయని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# నకిలీ లెటర్ ప్యాడ్‌లతో అరాచకాలు.. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లు!

- ●కోరపల్లిలో కాంగ్రెస్ కార్యకర్త పింగిలి రాకేశ్ బాగోతం
- ●అధికారుల తనిఖీ వేళ పరారీ..
- ●పార్టీ నుండి బహిష్కరించాలని గ్రామస్థుల డిమాండ్

జమ్మికుంట, నేటిధాత్రి
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముసుగులో పింగిలి రాకేశ్ అనే వ్యక్తి సాగిస్తున్న అక్రమాలు ఇప్పుడు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారాయి. తనను తాను తెలంగాణ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శిగా చెప్పుకుంటూ, నకిలీ లెటర్ ప్యాడ్‌లు సృష్టించి సామాన్య ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన నాయకులతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో ప్రదర్శిస్తూ, తనకు ఉన్నత స్థాయి రాజకీయ పలుకుబడి ఉందని నమ్మిస్తూ రాకేశ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని నమ్మబలికి, పేద ప్రజల నుండి భారీగా నగదు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు గ్రామస్థులు మండిపడుతున్నారు.
గతంలో కరీంనగర్ జిల్లా ప్రజావాణిలో రాకేశ్ సాగిస్తున్న అక్రమ వసూళ్లపై బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అధికారులు విచారణ నిమిత్తం కోరపల్లి గ్రామ పంచాయతీని సందర్శించారు. ఇందిరమ్మ కమిటీలోని ఐదుగురు సభ్యులను విచారించగా, నలుగురు సభ్యులు హాజరయ్యారు. అయితే, అధికారుల ఎదుట తన బాగోతం బయటపడుతుందనే భయంతో నిందితుడు రాకేశ్ అక్కడి నుండి పరారయ్యాడు.
అవినీతి పరుడైన రాకేశ్ వల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తోందని, తక్షణమే అతడిని పార్టీ నుండి బహిష్కరించాలని గ్రామస్థులు మరియు స్థానిక కార్యకర్తలు పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# సన్న బియ్యం పంపిణీకి ఏడాది పూర్తి

## మొగుళ్లపల్లి ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు



మొగుళ్లపల్లి నేటిధాత్రి:
భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ హిమబిందు కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలు ప్రతిరోజు కడుపు నిండా తినాలన్న గొప్ప లక్ష్యంతో సన్నబియ్యం పథకాన్ని తీసుకువచ్చారని ప్రతిరోజు శ్రీమంతుని తినే సన్న బియ్యం పేదలు తినాలని రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు నాణ్యత మైన సన్నబియ్యం పంపిణీ గత సంవత్సరం ఉగాది కానుకగా మార్చి 3 2025న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది సన్న బియ్యం పంపిణీకి ఏడాది పూర్తి చేసుకుంది నలుగురు ఉన్న కుటుంబానికి నెలకు 24 కేజీల చొప్పున ఏడాదికి 288 కేజీల సన్న బియ్యం అందిస్తుంది విలువైన బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది ఇది ఒక సామాన్య కుటుంబానికి ఏడాదికి వచ్చే అదనపు ఆదాయంతో సమానం పేదల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉంది అని ఎన్ని కోట్లు ఖర్చైనా ఈ స్కీమును కొనసాగిస్తుందని ఇది పథకాన్ని దీన్ని తీసేసే ధైర్యం ఏ ప్రభుత్వానికి చెయ్యదని తెలిపారు ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందని ఉప సర్పంచ్ హిమబిందు కోటేశ్వరరావు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారని ప్రభుత్వ లక్ష్యాన్ని ఆయన తెలిపారు ఇది సామాన్య ప్రజల జీవన పరిణామాన్ని పెంపొందించే గొప్ప కార్యక్రమాన్ని మూడు కోట్ల మందికి ప్రతి నెల నాణ్యత మైన సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ దేశంలో ఎక్కడ ఇటువంటి పథకం అమల్లో లేదని మొగుళ్లపల్లి ఉప సర్పంచ్ హిమబిందు కోటేశ్వరరావు తెలిపారు

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్ మాజీ ఎంపిటిసి మారుతిరావు పటేల్



జహీరాబాద్, నేటిధాత్రి:
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కమల్ పల్లి గ్రామపంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని మంగళవారం రోజు మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్ మరియు మాజీ ఎంపీటీసీ మారుతి రావు పటేల్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షుడు హనుమంతరావు పటేల్ సహకారంతో ఎంపీ సహాయక నిధుల నుంచి మంజూరైన రూ. 5 లక్షలు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు మా ప్రభుత్వం ఎంపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు.మేము అధికారంలో ఉన్న లేకున్నా అభివృద్ధి పనులు మాత్రం చేస్తూనే ఉంటాం ఇదే మా సిద్ధాంతం ప్రజల రవాణా ఇబ్బం దులను తొలగించడమే లక్ష్యంగా, ఎంపీ నిధుల నుంచి రూ. 5,000 00/– లక్షలతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదు. నాణ్యమైన రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. గ్రామాలు అభివృద్ధి చెందితేనే, దేశం ప్రగతి పథంలో పయనిస్తుంది. అనారు. మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పడానికి ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్లు నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు ధర్మారం సంజీవులు, మాజీ ఉపసర్పంచ్ మోహన్, వాడ నెంబర్లు బండారి మల్లేష్, రాజారాం, ఖాజ, బత్తిని మహేష్, బిక్కు సాబు, యువకులు బత్తిని సాయి, పండరి వసంత్,అలిగి మచ్చేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ నర్సంపేట మండల శాఖ ఏర్పాటు

## మండల శాఖ అధ్యక్షులుగా ఎస్కే సర్దార్



నర్సంపేట,నేటిధాత్రి:
నర్సంపేట మండలంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన మండల శాఖను ఏర్పాటు చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల శాఖ అధ్యక్షులుగా ఎస్కే సర్దార్ (ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ఎంపీపీఎస్ మాదన్నపేట) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శాంతమ్మ (ఎస్జీటీ, ఎంపీపీఎస్ హనుమాన్ దేవల్), బి. వెంకటేశ్వర్లు (ఎస్జీటీ, ఏకశిలా ఎయిడెడ్ పాఠశాల) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కె. రమేష్ (ఎస్జీటీ, ఎంపీయూపీఎస్ ముత్తోజీపేట) ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా జి. బిక్కపతి (ఎస్జీటీ, ఎంపీపీఎస్ రాజపేట), మ. వెంకటేశ్వర్లు (ఎస్జీటీ, ఎంపీపీఎస్ హనుమాన్ దేవల్), ఎస్. గోపాలరావు (ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల నర్సంపేట),జిల్లా కార్యదర్శులుగా డి. రవీందర్ (ఎస్జీటీ, ఎంపీపీఎస్ ఇటుకలపల్లి), ఎన్. విజయ్ (ఎస్జీటీ, ఎంపీపీఎస్ కొండ సముద్రం తండా), కె. కొమ్మాలు (ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ఎంపీయూపీఎస్ ముద్దంగపురం), పి. రాజేందర్ (ఎస్జీటీ, ఎంపీపీఎస్ నర్సంపేట) ఎన్నికయ్యారు.అలాగే ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి. బుచ్చి రాములు (ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల నర్సంపేట), సభ్యులుగా బి. శోభన్ కుమార్ (ఎస్జీటీ, ఎంపీపీఎస్ హనుమాన్ దేవల్), ఎం.డి. ఉస్మాన్ పాషా (ఎస్జీటీ, ఎంపీపీఎస్ ఊబ్లా తండా) ఎంపికయ్యారు.ఈ కమిటీని ఎం.డి. ఖాజా మొయినుద్దీన్, ప్రతిపాదించగా, బి. వెంకటేశ్వర ప్రసాద్ బలపరిచారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొర్రె సారయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు గుంటి రామచందర్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి కాకిర్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# గెలిస్తే రాజకీయ పార్టీ.. ఓడితే ఉద్యమ పార్టీ!

## బీఆర్ఎస్ నాయకులకే అంతు చిక్కని గందరగోళం!

- ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళే వుంది!
- గత ఎన్నికలలో ఓడిన వారిని నెత్తిన పెట్టుకుంటే అంతే సంగతి.
- గత ఎన్నికలలో జనంలో వున్న నాయకులే గెలిచారు.
- జనానికి దూరంగా ఉన్నవాళ్లు ఓడిపోయారు.
- గెలుపు గుర్రాల పేరుతో నిజమైన సేవకులను దూరం పెట్టారు.
- గతంలో పదవులు అనుభవించిన వారికి పార్టీ పని అప్పగించండి.
- కేసులంటే భయపడే నాయకులను పక్కన పెట్టండి.
- జైల్ అంటే జంకే నాయకులను దూరం పెట్టండి.
- జేజేలు కొట్టే వాళ్ళ వైపే చూడకండి.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- ఆరోపణలు వున్న నాయకులనే నెత్తిన పెట్టుకున్నారు.
- పార్టీ కోసం పోరాడిన వారిని పక్కన పెట్టారు.
- పది మంది వెళ్ళిపోయినా ఇంకా జ్ఞానోదయం కావడం లేదు.



పది మంది పోగానే పొంకణాలు కొట్టారు.

- కార్యకర్తలను తయారు చేసే కర్మాగారం అన్నారు.
- బీఆర్ఎస్ జనతా గ్యారేజ్ అని గొప్పలు చెప్పుకున్నారు.
- ఇప్పటికీ ప్రభుత్వ వ్యతిరేకత మీద ఆశలు పెట్టుకుంటున్నారు.
- బలమైన ఉద్యమ కారులకు అవకాశం కల్పించండి.
- అధికారం పోగానే పార్టీ మారిన వాళ్లను ఆదరించకండి.
- సెకండ్ క్యాడర్ కు అవకాశమిచ్చి చూడండి.
- రెండేళ్లలో ఉప్పెన లాంటి ఉద్యమాలు చేస్తారు.
- ఆరు గ్యారెటీల మీద నింగి నేల ఏకం చేస్తారు.
- అలాంటి ఉద్యమ కారులు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.
- తెగించి కొట్లాడే వాళ్ళు ఉద్యమ కారులే.
- అరాచకాలు చేసిన వారిని పక్కన పెట్టండి.
- పార్టీనే దూషించిన వారిని దూరం పెట్టండి.
- కొత్తనీరు, ఉద్యమ వీరులను ఆదరించండి.
- ఒకప్పుడు నియోజక వర్గాలలో భూకంపం లాంటి ఉద్యమాలు చేసేవారు.
- రెండేళ్లలో ప్రభుత్వానికి బయపడి నోరేత్తని వాళ్లే ఎక్కువయ్యారు.
- కొట్లాడినా ఆఖరుకు టిక్కెట్ వస్తుందో లేదో అని బీటి నేతలు ఆలోచిస్తారు.
- పార్టీ మీద ఈగ వాల్లకుండా ఇంకా ఉద్యమ కారులే చూసుకుంటున్నారు.
- అన్యాయం జరిగిన ఉద్యమ కారులను రంగలోకి దింపండి.
- ఒక్కసారి వారికి ఫ్రీ హ్యాండ్ ఇచ్చి చూడండి.
- గ్రూపుల రాజకీయం పక్కన పెట్టండి.
- పార్టీని పట్టుకొని, కేసీఆర్ ను నమ్ముకొని వున్న వారికి గుర్తింపు ఇవ్వండి.
- కళాకారులను కూడా గుర్తించి అవకాశాలు కల్పించండి.
- క్యాడర్ సూచనలు, సలహాల మేరకే అభ్యర్థులను ఎంపిక చేయండి.

హైదరాబాద్, నేటిధాత్రి:

అధికారంలో వున్నంత కాలం అంతా మంచిగానే కనిపిస్తుంది. మత్తుగానే వుంటుంది. ఓడిపోతేనే కాళ్ల కింద భూమి కదిలిపోతుంది. అసలు నిజం తెలుస్తుంది. అదికారంలో వున్నంత కాలం జేజేలు మాత్రమే వినిపిస్తాయి. సూచనలు,సలహాలు కూడా కనిపించవు. వినిపించవు. విమర్శలు అసలు దగ్గరకే రావు. నాయకులు కూడా చెప్పడానికి ధైర్యం చేయరు. ఓడిపోయిన తర్వాతే రాళ్లు పడుతున్నప్పుడు అసలు విషయం బోధపడుతుంది. అయినా మార్పు కనిపించలేదంటే జనానికి చేరువయ్యే ఆలోచన లేనట్లు..అందుకే ప్రజలు కొన్ని సార్లు ఆశలు పెట్టుకున్న పార్టీని పాతాళంలోకి నెట్టేస్తారు. ఎలాంటి కలలు లేని పార్టీలను అందలమెక్కిస్తుంటారు. సహజంగా ఏ పార్టీని ప్రజలు ఎల్లకాలం అదికారంలో వుంచరని ఓడిపోయిన వాళ్లు మాత్రమే చెబుతారు. ప్రజలకు చేరువగా, ప్రజల మనసులో నిలిచే నాయకులను ప్రజలు ఎప్పుడూ దూరం చేసుకోరు. గుజరాత్‌లో బిజేపి ఇప్పటికి వరుసగా ఏడు సార్లు గెలుస్తూ వస్తోంది. ప్రధాన మంత్రి మోడీ వరుసగా 25 సంవత్సరాలుగా రాజ్యాంగపదవిలో కొనసాగుతున్నారు. 13సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరం ప్రధానిగా కొనసాగుతున్నారు. ఓటమి అంటే తన జీవితంలో లేకుండా సాగిపోతున్నారు. గుజరాత్ నుంచి దేశమంతా పార్టీని విస్తరింపజేశారు. ఎదురు లేని నాయకుడుగా తిరుగులేని రాజకీయ శక్తిగా దేశాన్ని పాలిస్తున్నారు. ప్రధాని మోడీ, బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌లాగా ఉద్యమాలు చేసిన నాయకుడు కాదు. పోరాటాలు చేసిన నాయకుడు కాదు. రాష్ట్ర సాదనకు కారకుడు కాదు. ప్రాణాలు ఫణంగా పెట్టి ఉద్యమం చేయలేదు. ఆమరణ నిరసనలు చేసింది లేదు. రాష్ట్రాన్ని సాదించింది లేదు. రాజకీయాలను అనుకూలంగా మలుకున్నాడు. రాజకీయం అంతా తన వైపు తిప్పుకున్నాడు. తనే ఏకచ్ఛత్రాధిపత్యం చేస్తున్నారు. ప్రధానిగా మోడీ ఎంపికకు ముందే ఎంతో మంది ఉద్ధండులైన నాయకులు బిజేపిలో వున్నారు. కాని వాళ్లంతా మోడీనే కావాలని కోరుకునేలా చేశారు. ఇప్పుడు మోడీ తప్ప బిజేపికి మరో ప్రత్యామ్నాయం లేని నేతగా ఎదిగారు. ఇదీ రాజకీయం. కాని ఒక్కసారి 2014 ఎన్నికల్లో గెలవగానే ఇక టిఆర్ఎస్ అనేది ఉద్యమ పార్టీ కాదు. ఫక్తు రాజకీయ పార్టీ అని ప్రకటించినప్పుడే తన కాళ్ల కింద భూమిని కేసిఆరే స్వయంగా కదిలించుకున్నారు. రెండోసారి గెలిచిన తర్వాత ఇక తనకు ప్రత్యామ్నాయం రాష్ట్రంలో లేదనుకున్నారు. నేల విడిచి సాము చేశారు. ఇక తెలంగాణకు చేసిన సేవలు చాలు. ఇక దేశాన్ని పాలించే వైపు అడుగులు వేస్తామనుకున్నప్పుడే రాజకీయ ప్రయాణానికి కామా పెట్టుకున్నారు. కేసిఆర్‌ను తెలంగాణ ప్రజలు గొప్ప నాయకుడిగా తమ గుండెల్లో పెట్టుకున్నారు. తమ పాలిట దేవుడుగా చూసుకుంటున్నారు. నాయకులు చరిత్రలో నిలిచిపోవాలంటే దేశ నాయకులైతేనే సరిపోదు. దేశాన్ని పాలించే శక్తి వుంటేనే చరిత్ర గుర్తుంచుకోదు. మనదేశాన్ని 14 మంది ప్రధానులు పాలిస్తే ఓ నలుగురైదురి పేరు మాత్రమే వర్తమానం పదే పదే గుర్తు చేసుకుంటుంది. మిగతా వారెవరో చరిత్ర కూడా ఎప్పుడో మర్చిపోయింది. ఈ విషయం తెలిసిన కేసిఆర్ కూడా రాజకీయంగా తప్పటడుగు వేశారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ చేసినప్పుడే తెలంగాణ గుండె చప్పుడు అనే మాట జనం మర్చిపోయేలా తనే చేసుకున్నారు. ఇప్పటికీ తెలంగాణ ప్రజలకు కేసిఆర్ అంటే ఒక దైవంగా భావించే వారు కూడా వున్నారు. తెలంగాణ తెచ్చిన ధీరుడిగానే చూస్తున్నారు. తెలంగాణ చరిత్ర వున్నంత కాలం కేసిఆర్‌ను ప్రజలు మర్చిపోరు. కాని ఆ మరుపును కేసిఆర్ స్వయంగా కోరి తెచ్చుకునే రాజకీయం చేశారు. నిజం చెప్పాలంటే ప్రజల్లో వుండే నాయకుడికే పదువుల వెతుక్కుంటూ వస్తాయి. అంతే తప్ప ప్రజలకు దూరంగా రాజకీయాలు చేస్తాను... పదువులు పరుగెత్తుకుంటూ వస్తాయంటే ఓటములే ఎదురౌతాయి. అందుకే బిఆర్ఎస్ ఓటమి పాలైంది. ఇప్పుడు నిలబడేందుకు నానా తిప్పలు పడుతుంది. అయినా ప్రభుత్వ వ్యతిరేకత మీదనే ఇంకా బిఆర్ఎస్ ఆధారపడుతోంది. అంటే కళ్లు తెరిచినట్లు లేదు. ఒకసారి ఓడిన తర్వాత ఆశల పల్లకిలో ఊరేగింపు ఆగడం లేదు. వచ్చేది మనమే మనమే అని పదే పదే అనుకుంటే సరిపోదు. ప్రతిసారి మా ప్రభుత్వంలో అదిచ్చాం..ఇదిచ్చామని చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కేసిఆర్ ఏమిచ్చాడన్నది ప్రజలకు తెలుసు. ప్రజలకు తెలియని విషయాలు ఏమీ లేదు. ముందు పార్టీని గాడిన పెట్టుకోవాలి. ఎన్నికలకు ఇంకా కేవలం రెండున్న సంవత్సరాలు మాత్రమే వుంది. గత ఎన్నికల ముందు నేటిధాత్రి పదే పదే అనేక సూచనలు చేసింది. వాటిని పార్టీ పెడ చెవిన పెట్టింది. జేజేలు కొట్టే వారి మాటనే నమ్మింది. కాని పార్టీకి సూచనలిచ్చేవారిని పక్కన పెట్టింది. ఓటమి పాలైంది. అయినా ఏది నిజం..ఏది అబద్ధం అనేది ఇప్పటికీ తెలుసుకోలేకపోతోందా? అన్నీ తెలిసినా అదే దారిలో వెళుతోందా? అనేది ఆత్మ పరిశీలన చేసుకోకపోతే మళ్లీ భంగాపాటు తప్పదు. ఓటమిని ఖాతాలో వేసుకోక తప్పదు. అసలు పార్టీ ఎవరిని నమ్ముతోంది? ఎవరిని నమ్మడం లేదన్నదానిపై కూడా ఇప్పటికీ క్లారిటీ లేదు. ఉద్యమ కాలంలో పార్టీని మోసింది విద్యార్ధులు. కవులు, కళాకారులు, గాయకులు. యువకులు. బిఆర్ఎస్‌ను పెంచి పోషించింది కూడా ఆ వర్గాలే. ఆ వర్గాలు ఇప్పుడు కూడా పార్టీతోనే వున్నాయి. ఆ తరంలో కూడా పార్టీ సేవల్లో ముందున్న వాళ్లంతా ఉద్యమకారులే. అది పార్టీఎప్పుడూ మర్చిపోవద్దు. పక్కా రాజకీయ పార్టీ అనే పదమే బిఆర్ఎస్‌కు వర్తించదు. బిఆర్ఎస్ అంటేనే ఉద్యమ పార్టీ. ఇతర పార్టీలు ఎంత బిఆర్ఎస్ అన్నప్పుడే తెలంగాణను ఆత్మను కోల్పోయిందని చేసిన ప్రచారాన్ని ప్రజలు నమ్మారు. అందుకే బిఆర్ఎస్ ఓడించారు. ఎప్పటికైనా బిఆర్ఎస్ ఉద్యమ పార్టీ అనే ముద్ర పోనివ్వకూడదు. ఉద్యమ కారులు తెలంగాణ వస్తుందని, తమకు తర్వాత కాలంలో పదవులు వస్తాయని బిఆర్ఎస్‌తో సాగలేదు. తెలంగాణ కోసం మాత్రమే ముందుండి పోరాటం చేశారు. తర్వాత వారిని గౌరవించుకోవడం అనేది బిఆర్ఎస్ ప్రథమ కర్తవ్యం. ఆయా వర్గాలలో కొంత మందికి అవకాశాలు కల్పించామని చేతులు దులుపుకుంటే సరిపోదు. పైగా పార్టీ నాయకత్వాలు కూడా ఉద్యమ కారులకు ఇవ్వలేదు. అటు ప్రభుత్వ పదవులు దక్కక, ఇటు పార్టీ పదవుల్లో కీలకం కాలేక సతమతమైన ఉద్యమాకారులు ఉసురు పార్టీకి తగలొద్దు. అటు ఉద్యమ కారులుగా, ఇటు పార్టీ కార్యకర్తలుగా పనిచేసి పార్టీని నిలబెట్టిన వారిలో మెజార్టీ పాత్ర వారిదే..వారికి ఇప్పటికైనా పెద్ద పీట వేయండి. పార్టీని నమ్ముకొని కొనసాగుతున్న వారిని గుర్తించండి. వారికి పెద్ద పీట వేయండి. వచ్చే ఎన్నికల్లో వారికి అవకాశమివ్వండి. ప్రజల్లోకి వెళ్లమని చెప్పండి. అంతే కాని పదవుల కోసం పార్టీలో కొనసాగి, పార్టీఓడిపోగానే కండువాలు మార్చిన వారిని వదిలేయండి. బిఆర్ఎస్‌లో కొత్త నీరు కూడా కావాలి. ఆ సమయంలో అటు ఉద్యమ కారులకు, ఇప్పటికి దాకా పార్టీకి సేవలు చేస్తూ పదవులు రాని వారిని గుర్తించండి. ఉద్యమకాలం నుంచి ఇప్పటి దాకా పదవులు అందుకున్న వారిని పార్టీ సేవలకు వినియోగించండి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన వారి నాయకత్వాలను బాగా గమనించండి. అటు పార్టీకి పనిచేసిన వాళ్లు, నిత్యం ప్రజల్లో వున్న వాళ్లు మాత్రమే గెలిచారు. ప్రభుత్వంలో వుండి కూడా ప్రజలకు దూరమైన బిఆర్ఎస్ నాయకులు ఓడిపోయారు. బిఆర్ఎస్ నుంచి గెలిచినా పార్టీకి ద్రోహం చేసేవారిని పార్టీ నెత్తిన పెట్టుకున్నది. అవకాశ వాదులకు అవకాశం కల్పించింది. ఇంకా పార్టీలో అవకాశ వాదులు కూడా వున్నారు. వారిని గుర్తించండి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే, బిఆర్ఎస్ ఇప్పటికే సగం ఖాళీ అయ్యేది. వెళ్లిన వాళ్లు కూడా కాంగ్రెస్‌లో అనుకున్న తీరుగా తమ పనులు చేయలేకపోతున్నామన్న భావనలో వున్నారు. అందుకే గోడ దూకాలనుకున్నవారు వెనుకంజ వేశారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు కొంత మంది వెళ్లినా వచ్చిన వారికి చుక్కలు చూస్తున్నారు. అలాంటి కరుడు గట్టిన కార్యకర్తల నిర్మాణం జరగాలి. అంతే గాని అదినేత, ఇతర పెద్ద నేతలు చెప్పినట్లు వినే గొర్రెలుగా కార్యకర్తలుంటే పార్టీకి ఇలాంటి పరిస్తితే వస్తుంది. కాంగ్రెస్‌లో వద్దనుకున్న నాయకులను చేర్చుకుంటే పార్టీకి బలం పెరుగుతుందనుకుంటే ఉత్త మాట. పార్టీని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి బైటకు వెళ్లి మళ్లీ వస్తామనేవారే దిక్కనుకుంటే మొదటికే మోసం వస్తుంది జాగ్రత్త. కేకే, డి. శ్రీనివాస్, పోచారం శ్రీనివాస్ రెడ్డి లాంటి వారిని తెచ్చిపెట్టుకుంటే ఏమైంది? ఆ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోకపోతే కష్టం..! పార్టీకోసం మంచి చెప్పేవారికంటే, పార్టీని నమ్మించే వారి వల్లనే నష్టమని తెలుసుకోవాలి. ప్రజలకు పార్టీ తరతరాలు సేవలందించాలంటే కరుడు గట్టిన ఉద్యమకారులు, కార్యకర్తలనే పార్టీ నమ్ముకోవాలి.



"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు ముందు ముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999


నేటిధాత్రి 9
NETI DHATHRI
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు
ఆహ్వానం
పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.
"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999
సంప్రదించవలసిన చిరునామా..
Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034
"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026
22th ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా..
# ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.



### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ా% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ా% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్‌ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే
# టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండి ఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి
వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

- చల్లూరులో సీసీ కెమెరాలు ప్రారంభించిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ
- సీసీ కెమెరాల నిర్వహణ మనమందరి బాధ్యత



వీణవంక, నేటిధాత్రి:
నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయని, ఒక్క సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానమని కరీంనగర్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ వెంకటరమణ అన్నారు. మండలంలోని చల్లూరు గ్రామంలో గ్రామస్థుల సహకారంతో రూ.1.90 లక్షలతో 13 సీసీ కెమెరాలు వీణవంక ఎస్సైఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ హుజూరాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని, ఇప్పటికే పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నేరం జరిగినపుడు దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పెద్ద పెద్ద నేరాలను కూడా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలందరినీ ఈ సందర్భంగా అభినందించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం పోలీసు అధికారులను, దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ ఫసియొద్దీన్, పాలకవర్గ సభ్యులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్కపెల్లి లక్ష్మణ్, పొదిల రమేష్, తిరుపతి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగల అరెస్ట్ - రెండు వాహనాలు స్వాధీనం





నర్సంపేట, నేటిధాత్రి:
నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో ఇటీవల జరిగిన బైక్ దొంగతన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో పొన్నాల శివశంకర్ (పాల్వంచ), అతని భార్య పొన్నాల రేణుక, పర్ని అశోక్ ఉన్నారు.నిందితుల వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువ గల రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ముగ్గురిని రిమాండ్‌కు తరలించామన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన నిందితుడు శివశంకర్‌పై హైదరాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో పలు కేసులు నమోదై ఉన్నాయని వెల్లడించారు.దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన నర్సంపేట పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు రవికుమార్, అరుణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వాపురంలో మహిళ మృతి -కౌన్సిలర్ సంతాపం



నర్సంపేట, నేటిధాత్రి:
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్ సర్వపురంలో మంగళవారం జన్ను రాజు భార్య జన్ను లావణ్య మృతి చెందారు. ఈ సందర్భంగా 5వ వార్డ్ కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరి పెద్దలు ఆకులపెల్లి రమేష్, చిలుక జంపయ్య, కొంగర సాంబయ్య, మాసు స్వామి, పొన్నాల శంకర్, మాసు కొమ్మలు, బోట్ల కుమార్, తడుగుల ఎల్లయ్య తదితరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా॥ఏ. చంద్రశేఖర్ ఆదేశాలతో
- లబ్ధిదారులకు 18,35,500 /- సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



జహీరాబాద్ నేటిధాత్రి:
నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిది అని, నిరుపేదలు అనారోగ్యానికి గురై తన సొంత ఖర్చులతో ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న అనంతరం ఖర్చు అయిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేస్తుందని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా:చంద్రశేఖర్ తెలిపారు. నియోజకవర్గంలోని జహీరాబాద్,న్యాలకల్, కోహిర్, ఝరాసంఘం, మొగుడంపల్లి,మండలాల లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంచార్జ్ డా చంద్రశేఖర్ సూచన మేరకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మండల అద్యక్షులు హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు వీరా రెడ్డి, రాజ్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ,సత్వార్ పిఎసిఎస్ ఛైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి గారు, ఇప్పేపల్లి మాజీ పిఎసిఎస్ ఛైర్మెన్ వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు,శేఖర్ ,విష్ణు , ఫైజ్, తదితరులు అందజేశారు..సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మాజీ మంత్రి డా:చంద్రశేఖర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టివాసనలో మానవత్వం... మంజుల కవిత్వ గాథ





**బాల్యం :**

పల్లె పరిమళంలో పుట్టిన వ్యక్తిత్వం
మట్టివాసనలో మమకారం కలిసిన ఆ పల్లె గాలి...
అక్కడే మంజుల పత్తిపాటి అనే ఒక సున్నిత హృదయం రూపుదిద్దుకుంది.ఆలేరు పల్లె గాలిలో, మట్టి పరిమళంలో పెరిగిన ఆ చిన్నారి... పుస్తకాలతో పాటు జీవితాన్ని కూడా చదివింది.
రాధ--నర్సింహారావు దంపతులకు మూడవ సంతానంగా జన్మించిన ఆమెకు, తండ్రి ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదు---అది విలువల బాట.
1974లో ఆలేరు నేలపై పుట్టిన ఆ చిన్నారి, పుస్తకాల మధ్య మాత్రమే కాదు, ప్రకృతి ఒడిలో కూడా పెరిగింది. అల్లారుముద్దుగా పెరిగినా, ఆ పల్లె జీవితం ఆమెకు మానవత్వాన్ని నేర్పింది.
టైపింగ్ హయ్యర్, లోయర్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం---ఆమె పట్టుదలకి నిదర్శనం. తన చిన్ననాటి జ్ఞాపకాలను "పల్లెటూరి జ్ఞాపకాలు"గా పదాల్లో నింపినప్పుడు---ఆమె హృదయం కవిత్వంగా పలికింది.

**వివాహం :**

బాధ్యతల బాటలో బలమైన అడుగులు చిన్న వయస్సులోనే వివాహం... జీవితం ఒక్కసారిగా బాల్యాన్ని వెనక్కి నెట్టేసి బాధ్యతల వైపు నడిపింది. బావి నీళ్ళ బరువు కేవలం భుజాలపై కాదు-జీవితంపై పడింది.
బిందెలు మోసిన చేతులు, కట్టెల పొయ్యిపై వండిన వేళ్లు-కష్టాల్ని కరిగించి బలంగా మారాయి తర్వాత కలం పట్టి సమాజాన్ని మేల్కొలిపాయి.
ప్రతి కష్టం ఆమెను కూల్చలేదు-మరింత గట్టి చేసింది. ఆ కష్టాల్లో ఆమె చిరునవ్వు చచ్చిపోలేదు... అదే ఆమె అంతర్ముఖ బలానికి నిదర్శనం. కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేసి, తరువాత ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తూ-ఒక మహిళగా, ఒక తల్లిగా, ఒక వ్యక్తిగా తన పాత్రలను సమర్థంగా నెరవేర్చింది.

**రాజకీయ ప్రస్థానం:**

ప్రజల మధ్య పుట్టిన నాయకత్వం స్వార్థం లేని సేవాభావం-అదే ఆమెకు అసలైన గుర్తింపు.స్వల్ప వేతనంలోనూ అవసరమైన వారికి చేయూతనిచ్చిన ఆ మనసు, రాజకీయాలకు మార్గం చూపింది.అందరిలో కలసి పోయే, అందరి కష్టాల్లో
పాలుపంచుకునే తత్వాన్ని గ్రహించిన వారి జీవిత భాగస్వామి మంజుల పత్తిపాటిని తొలిసారిగా
రాజకీయ- రంగప్రవేశం చేయించారు. మండల కేంద్రంలోని మన్నెవారి తుర్కపల్లి నుండి దీ=నా పార్టీ తరుపున 2018 లో పోటీ పోటీ చేసి రెండు ఓట్ల తేడాతో ఓడినా---ఆమె సంకల్పం మాత్రం ఓడిపోలేదు. దీ=నా పార్టీ మండల అధ్యక్షురాలిగా, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, ప్రజల సమస్యలను తనవిగా భావించింది. రైతుల కష్టాలపై స్పందిస్తూ, రైతు సమస్యలపై గళమెత్తుతూ మార్కెట్ వ్యవసాయ కమిటీలో సేవలు అందించారు.హౌ రైతులకు హౌగోనె సంచులు అందుబాటులో ఉంచుతు
లారీల కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు.
రైతులకు సేవ చేస్తూ కరోన సమయంలో నిత్యావసర సరుకులు ప్రజలకు అందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆమె నాయకత్వం కేవలం పదవి కాదు, బాధ్యతగా మార్చుకొన్నది. సామాజిక సేవ చేస్తూ వారి కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత సాహిత్య రచనల పట్ల ఆమె ఆసక్తి కనపరచినారు. అందుకు ఇంకో కారణం ఆమె పడిన కష్టాలు కూడా.
రాజకీయ ప్రయాణంలో ఊరు ఊరు తిరుగుతున్నఅప్పుడు ప్రత్యక్షంగా ప్రజల సాధక బాధలు తెలుసుకొని స్పందించి అధికారులకు తెలియచేసి సమస్య పరిష్కారం చేసేది

**అక్షరయాత్ర;**

హృదయం పలికిన కవిత్వం జీవితాన్ని దగ్గరగా చూసిన కళ్లకు...
బాధను అనుభవించిన హృదయానికి... కవిత్వం ఒక సహజ స్పందన.
మంజుల కలం-కేవలం అక్షరాలు కాదు, అనుభవాల ప్రవాహం. ఆమె జీవితానుభవాలే ఆమె కలానికి మసి అయ్యాయి. మూడు వందలకు పైన కవితలు రాసింది. రైతుల కష్టం, మహిళల వేదన, బాల్యపు జ్ఞాపకాలు, ప్రకృతి పరిరక్షణ... ప్రతి అంశం ఆమె కవితల్లో జీవిస్తుంది.
రైతుల కష్టాలు, మహిళల అగచాట్లు,బాలకార్మిక వ్యవస్థ గురించి, పండుగలకు పకృతికి గల సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ గురించి, బాల్య స్మృతులు, ఓటు హక్కు విలువ,
కళాకారుల కష్టాలు, స్త్రీ హృదయం, సాంఘిక అంశాలపై మరియు కళాకారులు దేవుని రూపాలు, అమ్మ హృదయం, శ్రీ సీతారామ దివ్య చరితం, చివరి దుప్పటి

**వంటి వంటి రచనలు-**

**ఆమె అంతరంగ గాథలకు ప్రతిబింబాలు.** పత్రికలు, ఆన్‌లైన్ వేదికలు-అన్నింటిలో ఆమె కవిత్వం పాఠకుల హృదయాలను తాకుతోంది.

**ముగింపు:**

మట్టిలో మొలిచిన మానవత్వం, పద్యంగా వికసించింది మట్టిలో పుట్టి... కష్టాల్లో కరిగి...సేవలో వెలిగిన ఒక జీవితం-మంజుల పత్తిపాటి.
ఆమె కలం కేవలం రాయదు... మనసులను మేల్కొలుపుతుంది.
బాధను పలుకుతుంది. ప్రకృతిని కాపాడమని పిలుస్తుంది. మట్టివాసనలో మొలిచిన ఆ మానవత్వం... ఈరోజు కవిత్వంగా వికసించి, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

# స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీల్లో బాలాజీ విద్యార్థి ప్రతిభ



నర్సంపేట,నేటిధాత్రి:
హైదరాబాద్‌లో ఈ నెల 29న నిర్వహించిన స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీల్లో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థిని చి. దాక్షిక ప్రతిభ కనబర్చి రైసింగ్ స్టార్ ట్రోఫీను గెలుచుకుంది. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ఏ. వనజ విద్యార్థినిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. జ్యోతి, అక్షరధా స్కూల్ ప్రిన్సిపాల్ జి. భవాని, ఉపాధ్యాయులు జోసెఫ్, లక్ష్మీ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



## డ్రోన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

శాయంపేట నేటిధాత్రి:
శాయంపేట మండల కేంద్రం లో మార్క్ఫెడ్ సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన మొక్కజొన్న కొను గోలు కేంద్రాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించిన నిబం ధనల ప్రకారం మొక్కజొ న్నలను తీసుకువచ్చి మద్దతు ధరకు ఇక్కడి కొనుగోలు కేం ద్రంలో అమ్ముకోవాలని రైతు లు తమ పంటను మధ్యవ ర్తుల వద్ద అమ్మకుండా ప్రభు త్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాలనే విక్రయించు కోవాలి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చేసుకోవాలని రైతులకు సూచించారు అలా గే రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ కేంద్రాల ద్వారా రైతులకు సరైన ధర లభిస్తుందని మధ్య వర్తుల ప్రభావం తగ్గుతుంద న్నారు ఇది రైతుల ఆదా యాన్ని పెంచే దిశగా ముఖ్య మైన అడుగుగా భావిస్తు న్నారు.

**40% సబ్సిడీతో పిఎసిఎస్ కు డ్రోన్ ప్రారంభం**

రైతులకు 40 శాతం సబ్సి డీతో ప్రభుత్వం డ్రోన్లను పిఎ సిఎస్ ద్వారా అందించింది. అన్నదాతల అత్యధిక పరికారాలను వ్యవసాయంలో వాడటాన్ని ప్రోత్సహిస్తుంది వ్యవసాయంలో అత్యధిక పరికరాల వాడకశీ పెరుగు తుంది దీంతో పనులు చకా చకా అవుతాయి పంటల్లో చీడపీడల నివారణకు పి చికారి చేయడానికి డ్రోన్లు వినియోగం ఇటీవల ఎక్కు వవుతుంది రోజంతా చేసే పనినిలో కొన్ని గంటల్లో చేసే స్తాయి అయితే డ్రోన్ లో అధిక ధర కారణంగా అన్నదాతలు కొనలేకపోతున్నారు ఫలితం గా ప్రస్తుతం చాలామంది రైతు లకు పీఏసీఎస్ అందుబాటు లో ఉంచి ప్రభుత్వం రైతులకు అందిస్తుంది రైతులందరూ వ్యవసాయంలో వినియోగిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ స్థానిక సర్పంచ్ చింతల ఉమ రవిపా ల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మం డల కాంగ్రెస్ పార్టీ నాయ కులు,రైతులు పాల్గొన్నారు.

# కాట్రియాలలో శివాజీ విగ్రహ భూమి పూజ చిచ్చు.

## మూడు రోజులుగా ముదిరిన వివాదం...పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు.



రామాయంపేట, నేటిధాత్రి:
శివాజీ విగ్రహ స్థాపన స్థల వివాదం ఆ ఊర్లో వివాదాన్ని తెచ్చిపెట్టింది.ఇరు వర్గాల్లో గొడవ పెరిగి పోలీస్ స్టేషన్ దాకా వచ్చింది.వివరాల్లోకెళ్తే.. రామా యంపేట మండలం కాట్రియాల గ్రా మంలో మూడు రోజుల క్రితం శివాజీ విగ్రహ భూమి పూజకు యువత ఏర్పాట్లు చేసింది.అది ప్రభుత్వ స్థలం అంటూ ఒకరు వాదించగా..పనులు ఆగాయి.దీంతో కోపోద్రిక్తులైన యువకులు,మరొకరి మధ్య మాటల యుద్ధం పెరిగి గ్రామంలో గొడవ రాసుకుంటున్నది.

# జహీరాబాద్ తహశీల్దార్ నాగేశ్వర్ రావు మృతి



జహీరాబాద్, నేటిధాత్రి:
జహీరాబాద్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, నాగేశ్వరరావు మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నిబద్ధత గల అధికారిగా పేరు సంపాదించారు. ఇటీవల అస్వస్థతకు గురైన ఆయన, ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం ఉదయం మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఇది అనుకోకుండా జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వారు ఈ విషయం గురించి తెలియజేశారు. అతని మరణం పట్ల చాలా మంది సంతాపం తెలిపారు.

# న్యాల్కల్ మామిడ్డిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



జహీరాబాద్, నేటిధాత్రి:
న్యాల్కల్ మండలం మామిడ్డి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ సవిత జగన్నాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ పనులు గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యుడు రాజేశ్వర్ రెడ్డి, జగన్నాథ్, సంజీవరెడ్డి, తుక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# భూసేకరణ బాధితులకు సహాయం చేయండి

## భూ బాధితులు సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్యకు ఫిర్యాదు



జహీరాబాద్, నేటి ధాత్రి:
భూసేకరణ పరిహారాన్ని విడుదల చేయాలని విజ్ఞప్తి – సంగారెడ్డి జిల్లా, ఝరసంగం మండలం, ఎల్గోయ్ గ్రామ నివాసులు. నిమ్జ్ ప్రాజెక్ట్ కోసం సర్వే నంబర్లు 54 మరియు 125లోని మా భూమిని సేకరించారు. అయితే, మా భూములకు నష్టపరిహారం చెల్లించడం లేదు. మొత్తం 8 మంది పట్టాదారులు ఉన్నారు. మా వద్ద అసైన్‌మెంట్ కమిటీ జారీ చేసిన పట్టా సర్టిఫికేట్లు ఉన్నాయి. మేము దీని గురించి డిప్యూటీ కలెక్టర్‌ను అడిగినప్పుడు, ఆ భూమి మా ఆధీనంలో లేదని అప్పటి ఆందోలే ఎంఆర్ఓ రాశారని వారు చెప్పారు. ఝరసంగం మండలంలోని ఎల్గోయ్ గ్రామం గురించి ఆందోల్ ఎంఆర్ఓకు ఏమి తెలుసు? అందువల్ల, ఈ గ్రామంలోని 54 మరియు 125 సర్వే నంబర్లలో ఎంత మందికి పట్టాలు ఇచ్చారో మరియు ఎంత మంది అర్హులకు నిరాకరించారో దయచేసి విచారణ జరపండి. దీనిపై విచారణ జరిపి, నిజమైన పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే నకిలీ పట్టాదారులకు నష్టపరిహారం ఇచ్చిన అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలని వారు కోరారు. 8 మంది పట్టాదారులకు నష్టపరిహారం విడుదల చేయాలని మా విన్నపం. అధికారులు దీనిని ఉద్దేశపూర్వకంగా 9 సంవత్సరాలుగా ఆలస్యం చేస్తున్నారు, ఈ విషయంపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని వారు ఉన్నతాధికారులను కోరారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999